వాస్తవం
డెయిలీ. కామ్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక
మంగళవారం 08.09.2026
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


# తాత మధు వ్యాఖ్యలు బాధాకరం

## స్పీకర్ గడ్డం ప్రసాద్



**హైదరాబాద్:** ఎమ్మెల్సీ తాత మధు చేసిన వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. శాసనసభలో మంత్రి సీతక్క కన్నీళ్లు పెట్టుకోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని తెలిపారు. సీతక్క మాట్లాడు తున్న సమయంలో తనకు తెలియకుండానే కన్నీళ్లు వచ్చాయని పేర్కొన్నారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ నిర్వహించిన చిట్‌చాట్‌లో పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీతక్క తనకు ఐదేళ్లుగా రాఖీ కడుతున్నారని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్సీ తాత మధు వ్యాఖ్యల అంశాన్ని శాసనసభలో చర్చించి తీర్మానం చేయనున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలి పారు. అనంతరం ఆ తీర్మానాన్ని కౌన్సిల్‌కు పంపుతామని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు.

# వేమూరి గెలుపు సూత్రాలు



## రేవంత్ మళ్లీ అధికారం అందుకోవడం కష్టమేనంట

### తేల్చేసిన ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి






4లో..

- గడిచిన ఎన్నికల గెలుపు క్రెడిట్ అంతా రేవంత్‌కే
- వచ్చే ఎన్నికల్లో ఓడిపోతే బాధ్యత నేతలదంట
- రాధాకృష్ణ వారానికో పొంతనలేని పలుకు

వేమూరి ఈ వారం రాసిన కొత్తపలుకు సారాంశం ఒక్కటే..వచ్చే ఎన్నికల్లో మళ్లీ రేవంత్‌కు అధికారం దక్కడం అంత తేలికైన వ్యవహారం కాదని, అలాగే ఒకవేళ పార్టీ ఓడిపోతే దానికి రేవంత్ బాధ్యుడు కాదని, పార్టీలో ఉన్న అనైక్యత,గ్రూపు తగాదాలతోనే రేవంత్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురాలేకపోయారని ఇప్పటినుంచే జనాల్లో మెదళ్లలోకి విషపు రాతలను ఎక్కించే పనిలోకి వేమూరి దిగిపోయారని అర్థం చేసుకోవచ్చు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా ఉండాలంటే ఆంధ్రజ్యోతి సంస్థల అధిపతి వేమూరి రాధాకృష్ణ కొన్ని సూత్రాలు చెప్పారు. ముందుగా మొత్తం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డిని సొంతం చేసుకోవాలంట. కార్యకర్తల నుంచి నాయకుల వరకు అందరూ రేవంత్ నాయకత్వానికి జై కొట్టాలంట..అలా చేస్తే వచ్చే ఎన్నికల్లో మళ్లీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తారని ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ ప్రతీ వారం పలికే కొత్తపలుకులో ఈ వారం పలికారు.రెండోసారి అధికారంలోకి రావడం తెలుగునాట కష్టమని, చంద్రబాబు నాయుడు,వైఎస్ రాజశేఖర్ రెడ్డి,కేసీఆర్‌లు మాత్రమే పార్టీని రెండోసారి గెలిపించారని ఇందుకు అనేక కారణాలున్నాయని వేమూరి ఈ వారం తన కొత్తపలుకులో రాశారు.వారి మాదిరిగా రేవంత్ రెడ్డి కూడా రెండోసారి అధికారంలోకి రావాలంటే కాంగ్రెస్ అధిష్టానం అండదండలు రేవంత్‌కు బాగానే ఉన్నా.. రాష్ట్ర పార్టీలో మూడు వర్గాలుగా విడిపోయారని ఆ వర్గాలన్ని ఒక్కతాటిపైకి వచ్చి రాష్ట్రంలో ఉన్న క్యాడర్ అంతా రేవంత్‌కి జైకొడితేనే మరోమారు రేవంత్ ముఖ్యమంత్రి కుర్చీమీద కూర్చోగలుగుతారని వేమూరివారు సలహా ఇచ్చారు.

## తెలంగాణలో 'సర్' పొడిగింపు



**హైదరాబాద్:** తెలంగాణలో మరోసారి 'సర్' గడువును ఎన్నికల సంఘం పొడిగించింది. ఆఖరు తేదీ సమీపిస్తున్న వేళ ఓటరు జాబితాలో సవరణలు చేసుకునేందుకు అక్టోబర్ 7వ తేదీ వరకూ అవకాశమిచ్చింది. సర్ నోటీసులకు ధ్రువపత్రాలను సమర్పించి తమ ఓటును కాపాడుకునేందుకు ఈ గడువు ఇచ్చింది. నవంబర్ 9వ తేదీన ఓటర్ల తుది జాబితాను ప్రకటిస్తామని ఈసీ వెల్ల డించింది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ఎన్నికల అధికారి ఓ ప్రకటన విడుదల చేశారు. ఓటర్ జాబితాలో పేరున్నా.. సర్ నోటీ సులు అందుకున్న వారికి ఎన్ని కల సంఘం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో మరోసారి సర్ గడువును పొడిగిం చింది ఈసీ. సర్ నోటీ సులు, అభ్యంతరాల స్వీకరణ, బీఎల్‌వోలకు ధ్రువపత్రాల సమర్పణలో జాప్యం జరుగు తున్నందున తుది గడువును అక్టోబర్ 7వ తేదీ వర కూ పెంచింది. సర్ నోటీ సులు, ఫిర్యాదులు, అభ్యంతరాల స్వీకరణకు నవంబర్ 5వ తేదీ వరకు సమ యమిచ్చింది. నవంబర్ 9వ తేదీన ఓటర్ల తుది జాబితా ను ప్రకటిస్తామని ఎన్నికల సంఘం పేర్కొంది.

## రాష్ట్రంలో కోటి ఓట్ల తొలగింపునకు కుట్ర : రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 7 :** ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను అస్త్రంగా మలుచుకొని తెలంగాణలో కోటి ఓట్లను తొలగించేందుకు కుట్ర జరుగుతున్నదని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం హైదరా బాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ ఉపాధ్యక్షుడు, సీపీఎం సీనియర్ నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో బీజేపీ గెలువలేన ప్పుడు నరేంద్రమోదీ ప్రభుత్వం సీబీఐ,ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను ఉపయో గించిందని, ఇదేవి ధంగా ఇప్పుడు 'సర్'ను ఉపయోగించి బీజేపీ వ్యతిరేక ఓట్లను తొలగిం చేందుకు ప్రయత్నిస్తున్నదని ధ్వజమెత్తారు. అంతకుముందు సారంపల్లి మల్లారెడ్డి చిత్ర పటానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించడంతో పాటు ఆయన రచించిన పుస్తకం, పాటల సీడీలను ఆవిష్కరించారు. వ్యవసాయ రంగానికి సారంపల్లి మల్లారెడ్డి అందించిన సేవలను కొనియాడారు.

# కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

## మధును డిస్మిస్ చేయాలి

## సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 7:** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై అసెంబ్లీలో దుమారం చెలరేగింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ.. చీకటి మిత్రులను కాపాడేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో చర్చలు జరిగిన తర్వాతే నిర్ణయాలు జరుగుతాయని.. నిర్ణయాలు జరిగిన తర్వాత చర్చలు జరగవని స్పష్టం చేశారు. అన్ని అం శాలపై చర్చకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. బీజేపీ లేవనెత్తిన అంశాలపైనా చర్చ జరుగుతుందన్నారు. స్పీకర్ చైర్‌ను అవమానిస్తే స్పందించా ల్సిన అవసరం బీజేపీకి లేదా అని ప్రశ్నించారు. సభ్యుల హక్కులను కాపాడే స్పీకర్‌ను అవమా నించారని మండిపడ్డారు.అత్యంత అవమాన కరంగా స్పీకర్‌నుద్దేశించి మాట్లాడితే.. ఇంతకంటే చర్చకు ప్రాధాన్యమున్న అంశం ఇంకేముంటుందని సీఎం అడిగారు. ఇది స్పీకర్ చైర్ గౌరవానికి సంబంధించిన విషయంగా చెప్పుకొచ్చారు. సభాపతి గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బీఆర్ఎస్ వేసిన అపవాదు, దుర్మార్గాలను బీజేపీ ఎందుకు కాపాడుతోందని ప్రశ్నించారు. సమాజం తలదించుకునేలా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇవాళ తెలంగాణకు చీకటి రోజని అన్నారు. ఇది 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానమని తెలిపారు. దూషించాలని కేసీఆరే పురిగొల్పి పంపించారని ఆరోపించారు. సభ్య సమాజం సహించలేని భాష మాట్లాడారంటూ సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.దళితులు, గిరిజనులే కాదు.. సభ్య సమాజానికే జరిగిన అవమానం ఇది అని ముఖ్యమంత్రి అన్నారు. ఇవాళ తెలంగాణ ఆత్మగౌరవానికే గాయమైందని.. స్పీకర్‌పై అత్యంత అసభ్యకరంగా మాట్లాడారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక దళిత వ్యక్తిని సీఎం చేస్తానని,



దళితులకు 3 ఎకరాలు ఇస్తామని చెప్పి కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. దళిత ఉప ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేసిన ఘనత కేసీఆర్‌ది అంటూ వ్యాఖ్యానించారు. సభాపతిని దూషించడం అందరికీ అవమానకరమన్నారు. స్పీకర్‌పై అభ్యంతరకరంగా మాట్లాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును సమర్థించాలని బీజేపీ చూస్తోందా అని ప్రశ్నించారు. అందరం ముక్తకంఠంతో ఖండించాల్సిన సమయమిది అని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలని సూచించారు.దళిత వ్యక్తిని ప్రతిపక్ష నేతగా చూడలేకపోతున్నారని సీఎం అన్నారు. బీఆర్ఎస్ దళిత వ్యతిరేక ఆలోచనను సరిదిద్దకపోతే భవిష్యత్ తరాలు ఈ సభను క్షమించవన్నారు. ఈ రకమైన అవమానం ఎప్పుడూ, ఎక్కడా జరగలేదని వ్యాఖ్యానించారు. ఈ అంశానికి సంబంధించి కేసీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. స్పీకర్ చైర్‌ను అభ్యంతరకర భాష మాట్లాడిన ఎమ్మెల్సీ తాతా మధును బీఆర్ఎస్ డిస్మిస్ చేయాలన్నారు. తాతా మధుతో రాజీనామా చేయించాలని.. లేకపోతే బర్తరఫ్ చేయాలన్నారు. తాము ఏం మాట్లాడినా వెనుక కేసీఆర్ ఉన్నారని బీఆర్ఎస్ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# క్షమాపణ చెప్పేదాకా వదలం

- మహిళా ఎమ్మెల్యేలపై దాడికి సీఎం రేవంత్‌దే బాధ్యత
- ఇదేనా ఇందిరమ్మ రాజ్యం? ఇదేనా ప్రజాపాలన?
- కాంగ్రెస్ సర్కార్ 1,000 రోజుల వైఫల్యాలను ఎండగడుతామనే భయంతోనే అడ్డుకుంటున్నరు
- రాహుల్‌గాంధీకి ఒక రూల్.. మాకొక రూలా?
- దాడి చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- సీఎంపై మాట్లాడితే మైకివ్వననే హక్కు స్పీకర్‌కు లేదు
- ఏకపక్షంగా ఉన్న సభాపతిపై అవిశ్వాసం పెడుతం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




5లో..

మహిళా శాసన సభ్యులు, మాజీ మంత్రులు, సీనియర్ శాసన సభ్యులపై సోమవారం జరిగిన అక్రమ దాడి, దాష్టీకానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే ముమ్మాటికీ బాధ్యత వహించాలని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. మహిళా ఎమ్మెల్యేలు అని కూడా చూడకుండా వారి చీరలు లాగ డం, గొంతులు పట్టుకోవడం, జుట్టు లాగుతూ దాడి చేయడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తంచేశారు.

# నవగ్రహా విగ్రహాల ప్రతిష్టాపన



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఆలయ అర్చకులు కందాలై వెంకటరమణ చార్యులు ఆధ్వర్యంలో ఘనంగా ఆదిత్యాది నవగ్రహా విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ...గత మూడు రోజుల నుండి వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించి సోమవారం భక్తిశ్రద్ధలతో నవగ్ర విగ్రహా ప్రతిష్టాపన నిర్వహించామని అన్నారు. ప్రతి రోజు స్వామివారిని ఎలా దర్శించుకుంటామో ఈ నవగ్రహాలను కూడా అలా దర్శించుకుంటే సిరిసంపదలు కురుస్తాయని ఆలయాల్లో నవగ్రహాలు ప్రతిష్టించుకుంటారని తెలిపారు. ఈ ఆలయంలో మొదటిసారి ఈ నవగ్ర విగ్రహ ప్రతిష్టించామని స్వామివారి కన్నా ముందు నవగ్రహాలను దర్శిం చుకోవడం చాలా మంచిదని తెలిపారు. ఈ నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు, గ్రామ ప్రజలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపాకటాక్షాలు ఉండాలని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మల దహనం



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు గొట్టె ప్రభాకర్ ఆధ్వర్యంలో సోమవారం బస్టాండ్ చౌరస్తా వద్ద దిష్టిబోమ దహనం చేశారు. గౌరవప్రదమైన అసెంబ్లీ స్పీకర్ దళితుడైన గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు దళిత జాతిని కించపరిచినట్లేనని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటి సభ్యులు నాగం కు మార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల దేవస్వామి,సంతపురి బాల్ రెడ్డి, ఆదిత్య రెడ్డి, అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌కు ఛార్జ్ షీట్ అందజేసిన బీఆర్ఎస్ నాయకులు



**వాస్తవం : రాజేంద్రనగర్**

పోరు బాట సందర్భంగా ప్రజావాణి ద్వారా సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్‌కు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చార్జ్ షీట్‌ను అందజేసిన మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు సీతారాం ధూళి పాళ మాట్లాడుతూ... 1000 రోజులు అయినా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాం గ్రెస్ ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రత్యేకించి మణికొండ, నెక్నాంపూర్ మున్సిపల్ డివిజన్లోని ప్రధాన సమస్యలు తీవ్రమయ్యాయన్నారు. పుప్పాల గూడ అంబేద్కర్ భవనం, స్మశాన వాటిక రహదారి, బుల్కాపూర్ నాలా పనులు అట కెక్కాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు, నీటిపారుదల పైప్ లైన్, క్రికెట్ గ్రౌండ్ నిర్మాణం, రహదారుల విస్తీర్ణత, వీధి దీపాల సమస్యలు, ట్రాఫిక్, గుం తలమయమైన రోడ్ల సమస్యలతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమ స్యలను మున్సిపల్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈ నేప థ్యంలోనే ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చార్జ్ షీట్ కమిషనర్‌కు అం దజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణరావు, ఆరిఫ్ మహమ్మద్, సుమనలిని, జయరాం, బాబురావు తదితరులు పాల్గొన్నారు.






# ఎస్ఐఆర్‌లో అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు ఇవ్వాలి

**విచారణ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలి**

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో అనామలీస్,నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు ఇవ్వాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీ సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా అనామలీస్, నో మ్యాపింగ్ జాబితాలో నోటీసులు జనరేట్ అయిన వారికి నోటీసులు అందజేత, హియరింగ్ నిర్వహణ, ఆమోదించిన దరఖాస్తులపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీ సుదర్శన్ రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరె న్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి హాజరయ్యారు. అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసుల జారీ, పంపిణీ, విచారణ ప్రక్రియ పై జిల్లాల వారీగా సీఈఓ సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... నోటీసులు అందుకున్న వారికి హియరింగ్ నిర్వహించి.. వారు ఇచ్చిన డాక్యుమెంట్లను బీఎల్ఓల ద్వారా అప్లోడ్ చేసిన అనంతరం డేటా ఎంట్రీ చేయించే ప్రక్రియ సైతం వేగవంతం చేయాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేస్తున్న వివరాలు, పత్రాలను ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు పరిశీలించాలని ఆదేశించారు. విచారణకు పూర్తి అవకాశం కల్పించి, వారి వివరాలు, గుర్తింపు కార్డులు నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.విచారణ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరిం చాలని, ప్రతి కేసుకు సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. నోటీసులు అందుకున్న ఓటర్ల విచారణ ప్రక్రియ కూడా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. నిర్ణీత గడువులోగా విచారణను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాలో ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా 83,846 నోటీసులకు గాను 59,588 మంది ఓటర్లకు నోటీసులు అందజేయడం పూర్తి అయ్యాయని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జిల్లాలో హియరింగ్ షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈఆర్ఓలు తమ పరిధిలోని బీఎల్ఓలు, బీఎల్ఏలతో సమావేశం నిర్వహించాలని, నోటీసుల జారీ, గుర్తింపు కార్డుల వివరాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కె ఎస్ బి కుమారి, తహసీల్దార్లు మహేష్, జయంత్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఎలక్షన్ సెక్షన్ అధికారి రెహమాన్ పాల్గొన్నారు.

# హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు

**రూ.6.60 కోట్ల పరిపాలనా అనుమతులు**

**ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు**

**వాస్తవం: హుస్నాబాద్ :**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల ప్రజలు హుజురాబాద్‌కి వెళ్ళే మార్గంలో ఎదురవుతున్న ఇబ్బందులు హైలెవల్ బ్రిడ్జి మంజూరుతో తీరనున్నాయని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.నియోజకవర్గ ప్రజలకు రవాణా సౌకర్యాల మెరుగుదలకు మరో కీలక ముందడుగు పడిందని ఆకాంక్షించారు. హుజురాబాద్ – సుందరగిరి రహదారిపై కిలోమీటర్ 10/0-2 వద్ద 6 వెర్టికల్ (6వి ) హైలెవల్ బ్రిడ్జి (10 మీటర్ల వెడల్పు) నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 6.60 కోట్ల పరిపాలనా అనుమతి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని మంత్రి వెల్లడించారు.ఎండీఆర్ ప్లాన్ 2026-27 కింద ఈ నిధులను కేటాయిస్తూ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో ఆర్ టి నెంబర్ 474 ద్వారా పరిపాలనా అనుమతి లభించింది.ఈ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంతో పరిసర గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రాకపోకలకు ఎదురయ్యే ఇబ్బందులు తగ్గడంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తులు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజల ప్రయాణానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా రహదారులు, వంతెనల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.హైలెవెల్ బ్రిడ్జి మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకె ళ్తామని మంత్రి స్పష్టం చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి పట్ల తమ చిరకాల స్వప్నం చాలా దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న హై లెవెల్ బ్రిడ్జి మంజూరు పట్ల ని యోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.



# నాణ్యమైన విద్యకు తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు

**రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**కోనరావుపేట మండలానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు**

**వాస్తవం : కోనరావుపేట**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ను అభివృద్ధి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృ త్వంలో ప్రజా ప్రభుత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏ ర్పాటు చేస్తున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కొనరావు పేట మండల కేంద్రంలో మంజూరు అయినట్లు ఆది శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రీ-ప్రైమరీ నుంచి ఉన్నత తరగతుల వరకు సమగ్ర విద్యను అందించేలా ఈ పాఠశాలలను తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు డిజిటల్ తరగతి గదులు, ఆధునిక సైన్స్ ల్యాబొరేటరీలు, గ్రంథాలయాలు, కంప్యూటర్ సదుపాయాలు, క్రీడా వసతులు వంటి మౌలిక సదుపాయాలను కల్పించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. చదువుతో పాటు విద్యార్థులలో సృజనాత్మకత, నైపుణ్యాలు, క్రీడా ప్రతిభను పెంపొందించేలా విద్యా విధానాన్ని రూపొందిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించడమే తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ప్రధాన ఉద్దేశంగా ఉంది. ఈ పాఠశాలల ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు సమానమైన విద్యా అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా పాఠశాలల్లో మరమ్మతులు, మౌలిక వసతుల కల్పన చేపట్టగా.. వేములవాడ నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణ పనులు కొన సాగుతున్నాయి.కోనరావుపేట మండలానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేయడంపై విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# హుస్నాబాద్ నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు

**మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు పట్ల నియోజకవర్గ ప్రజల హర్షం**

**వాస్తవం : హుస్నాబాద్ :** హుస్నాబాద్ నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టీజీపీఎస్ ) మంజూరు కావడంపై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి, విద్యారంగ అభివృద్ధికి నిరం తరం కృషి చేస్తున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.హుస్నాబాద్ కు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన విద్యను అందించేందుకు 73 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌లో మౌలిక వసతుల కల్పనకు రూ. 699.895 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఈ జాబితాలో కరీంనగర్ జిల్లా, హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం, చిగురుమామిడి మండలంలోని చిగురుమామిడి పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా ఎంపిక చేశారు. ఈ పాఠశాల అభి వృద్ధికి రూ. 9.62 కోట్ల అంచనా వ్యయం కేటాయిం చారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ద్వారా ప్రీ-ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు ఆధునిక మౌ లిక వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుకూ లమైన వాతావరణాన్ని కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.హుస్నాబాద్ నియోజక వర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు కావడం వల్ల చిగురుమామిడి మండలంతో పాటు పరిసర ప్రాంతాల విద్యార్థులకు ఎంతో ప్రయో జనం చేకూ రుతుందని ప్రజలు పేర్కొన్నారు. విద్యా రంగానికి ప్రాధాన్య తనిస్తూ నియోజక వర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇందుకు కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# దళిత వ్యతిరేక పార్టీ బీఆర్ఎస్

**స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్సీ తాత మధు రాజీనామా చేయాలి**

**కెసిఆర్, తాత మధుల దిష్టిబొమ్మల దహనం**



**వాస్తవం : బెజ్జంకి సెప్టెంబర్ 7**

టిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు సోమవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ పై దూషించడాన్ని నిరసిస్తూ బెజ్జంకి మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్సీ తాత మధుల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మొదటి నుండి దళిత వ్యతిరేక పార్టీ అని,దళితులను అనేక సార్లు కించపరిచే విధంగా కేసీఆర్ మాట్లాడారని,వారి అహంకారానికి నిదర్శనం ఈ సంఘటన అని తీవ్రంగా మండిపడ్డారు.నిన్న కేసీఆర్ ఫామ్ హౌస్‌లో మీకు ఇదే నేర్పించినాడా అని ప్రశ్నించారు. హరీష్ రావు మహిళ పోలీసుల ముందు టీ షర్ట్ విప్పి మహిళా పోలీసులను అవమానపరిచడం వారి అహంకారానికి నిదర్శనం అన్నారు.వెంటనే కేసీఆర్ , ఎమ్మెల్సీ తాత మధులు తమ పదవులకు రాజీనామా చేసి స్పీకర్ గడ్డం ప్రసాద్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ నాయకుల ఇళ్లు ముట్టడిస్తామన్నారు.మాజీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్,కేటీఆర్, హరీష్ రావు లు మొదటి నుండి దళిత ద్రోహులనీ వారికి ఎమ్మెల్యేలు గా ఉండటానికి అర్హత లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్, జెట్టి రమేష్, బైరా సంతోష్,గుర్రాల బాల్ నరసింహారెడ్డి,గండికోట సురేష్ ,గాజ శ్రీనివాస్, తిరుపతి,మాజీ సర్పంచ్ రావుల నరసయ్య,ఉప సర్పంచ్ మచ్చ కుమార్ , వార్డు సభ్యులు ఎలిగే సతీష్, బొనగం రమేష్, కుంట శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు కర్రావుల సందీప్, జెల్లా ప్రభాకర్, బోనగిరి శ్రీనివాస్, శ్రీహరి, కుసుంబ శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ కుంట హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

**కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్**



**వాస్తవం : హుస్నాబాద్ :**

నాటిన ప్రతి మొక్కను కాపాడాలని హుస్నాబాద్ 11వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 4 వ,11 వ వార్డ్ లో చైర్ పర్సన్ ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పూదరి వరప్రసాద్ మాట్లాడుతూ...ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వా రా పచ్చదనం పెంపొందించడంతో పాటు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావర ణా న్ని ఏర్పాటు చేయవచ్చని,ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై మొక్కలను నాటి వాటిని బాధ్యతగా సంరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి,వైస్ చైర్పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్స్ తిరుపతి,రాజు, మం జుల, కో ఆప్షన్ మెంబర్ హసన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వడ్డేపల్లి వెంకట రమణ, కాంగ్రెస్ నాయకులు కృష్ణ స్వామి,సతీష్, బత్తుల రవీందర్, మున్సిపల్ అధి కారులు, రవి కుమార్, మెప్మా ఆర్ పి లు, వార్డ్ సభ్యులు గట్టు శ్రీనివాస్, గట్టు సాయి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సేవల్లో నేను సైతం అంటున్న రాజన్న ఆలయ విశ్రాంత ఉద్యోగి ద్వారక శేఖర్



**వాస్తవం: వేములవాడ**

శ్రావణ సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో కోడెల కోడెల క్యూ లైన్‌లో వేలాది మంది భక్తులు గంటల తరబడి వేచి ఉండడం, ఎండవేడిమి అధికంగా వుండడం వల్ల భక్తులకు తన వంతుగా ఏదైనా సహకారం అందించాలన్న తాపత్రయంతో రాజన్న ఆలయ విశ్రాంత ఉద్యోగి ద్వారక శేఖర్ -శ్రీదేవి దంపతులు భక్తులకు అందించడానికి 2వేల మినరల్ వాటర్ బాటిల్స్ తెప్పించి కోడెల క్యూ లైనులో వెళ్లే భక్తులకు ట్రస్టు ద్వారా అందించారు ఇలాంటి దాతృత్వం, సేవాదృక్పదం గల వారు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ గ్రూపులలో ఉండడం మాకు ఆనందంగా ఉందని, అంతేకాకుండా ఇలాంటి సేవాకార్యక్రమాలకు సహకారం అందించాలనుకునే దాతలు ట్రస్ట్ సభ్యులను గాని ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ద్వారక శేఖర్ తోపాటు ఆలయ ఉద్యోగి రాం కిషన్ రావు, ట్రస్ట్ సభ్యులు మధు కవిత, ఎస్.పీ.ఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఇంటి పర్మిషన్.. ప్రార్థనా మందిరం నిర్మాణం?

# అధికారుల దృష్టికి వివాదం

**నిర్మాణ అనుమతులపై కాలనీవాసుల ఫిర్యాదు**



**వాస్తవం: వేములవాడ:** వేములవాడ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు విద్యానగర్ కాలనీ, దానిమ్మ తోట ప్రాం తంలో ఓ ప్రార్థనా మందిరం నిర్మాణంపై కాలనీవాసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సర్వే నంబర్ 1389లోని ప్లాట్ నంబర్ 92లో ఇంటి నిర్మాణానికి అనుమతి తీసుకుని, అందుకు భిన్నంగా నిర్మాణం చేపట్టినట్లు ఆరోపిస్తూ సమగ్ర విచారణ జరిపించాలని సోమవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయం లో నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఈ అం శంపై సుమారు 60 మంది కాలనీ వాసులు వ్యక్తిగతంగా ఫిర్యాదులు సమర్పించినట్లు తెలిపారు. నిర్మాణ అనుమతులు, భవన వినియోగం, నిబంధనల అమలు తదితర అం శాలను అధికారులు పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని వారు కోరారు.ప్రార్థనా మందిరం నుంచి వెలువడుతున్న శబ్దం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు అసౌకర్యానికి గురవుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. శబ్ద కాలుష్య నిబం ధనలు, స్థానిక సంస్థల అనుమతులు, భవన వినియోగ నిబంధనలను అధికారులు పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.ఇంటి నిర్మాణానికి మంజూరైన అనుమతులకు అనుగు ణంగానే నిర్మాణం జరిగిందా? భవన వినియోగంలో నిబంధనలు పాటించారా? అనే అంశాలపై టౌన్ ప్లానింగ్, మున్సిపల్ అధికారులు రికార్డులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. కాలనీవాసుల ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని వేములవాడ మున్సిపల్ కమిషనర్, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించినట్లు ఫిర్యాదుదారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పల్లె శ్యాంసుందర్ రెడ్డి, గడప కిషోర్ రావు, నర్సయ్య, వెంకట్రావు పాల్గొన్నారు.

# విధి వంచిత కుటుంబానికి చేయూత



**వాస్తవం : కోనరావుపేట**

కోనరావుపేట మండలం బావుసాయి పేట గ్రామానికి చెందిన వడ్నాల రాజు(19) చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ శివారులో రెండు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. యువకుని తండ్రి చిన్నతనంలోనే అనారోగ్యంతో చనిపోయాడు. అప్పటి నుంచి రాజు చదువుకుంటూనే చిన్న చిన్న పనులు చేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉండేవాడు అయితే రోడ్డు ప్రమాదంలో రాజు చనిపోవడంతో నిరుపేద కుటుంబానికి పెద్దదిక్కు లేకుండా పోయారు. మృతునికి 8వ తరగతి చదువుతున్న సోదరి వైష్ణవి, అనారోగ్యంతో మంచానికి పరిమితమైన తల్లి రాజేశ్వరి ఉంది . స్వంత ఇల్లు ఇలాంటి ఆస్తులు లేని విషయం తెలుసుకున్న రుద్రంగి మండల కేంద్రానికి చెందిన జడ్పీహెచ్ఎస్ 2000 2001 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం రూ. 25 వేలు నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....బాధిత కుటుంబానికి స్వచ్ఛంద సంస్థలు దాతలు ఆర్థిక సహాయం అందించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అల్లూరి గంగారెడ్డి, దరిపెల్లి రవి, గడప వేణు, కాదాసు మహేందర్, కాదాసు లక్ష్మణ్, రేగుల మల్లేశం, ఆకుల రవి , బావుసాయిపేట సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా , నందు గౌడ్ , శ్రీనివాస్ గౌడ్, నరేష్, దేవయ్య, కళ్యాణ్ పాల్గొన్నారు.

# మాజీ మంత్రుల అరెస్టుకు నిరసనగా బీఆర్ఎస్ రాస్తారోకో

**వాస్తవం : మాడుగులపల్లి :**



మాజీ మంత్రులు, ప్రస్తుత ఎమ్మెల్యేలు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, తన్నీరు హరీష్ రావుల అక్రమ అరెస్టుకు నిరసనగా మాడుగులపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యలు మానుకోవాలని హితవు పలికారు. నాయకులను అరెస్టు చేయడంపై దృష్టి పెట్టడం కాకుండా, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల ఆరు గ్యారెంటీలు ప్రకారం , నియామకాలు ఇస్తూ సక్రమంగా పాలన సాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారుడు పోకల రాజు, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు మారుతి వెంకటరెడ్డి, కాసిం, గోవింద్ రెడ్డి, గంగాధర్, బొబ్బిలి శ్రీనివాస్, చంటి, రాబర్ట్, కర్ర ఇంద్రారెడ్డి, నేలపట్ల లక్ష్మయ్య, ఏడుకొండల్,తవిటి సైదులు, దాసరి నాగరాజు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ రిక్రూట్మెంట్ పై అవగాహన సదస్సు



**వాస్తవం : హుస్నాబాద్ :**

హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం పోలీసు ఉద్యోగాల రిక్రూట్మెంట్ పై అవగాహన సదస్సును కె.ఎన్.ఆర్ ఇన్స్టిట్యూట్, కరీంనగర్ వారి సౌజన్యంతో వాణిజ్య శాస్త్ర విభాగము మరియు జాతీయ సేవా పథకం యూనిట్ వారు సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ... సరైన ప్రణాళిక, సమయపాలన, కార్యాచరణతోనే పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చు అని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలో పెద్ద సంఖ్యలో కానిస్టేబుల్ మరియు ఎస్సై ఉద్యోగాల నియామకపు ప్రవేశ ప్రకటన విడుదల చేసిందని, దానికిగాను కళాశాలలో పోటీ పరీక్షలకై అర్హులైన విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతో పాటు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. కెఎన్ఆర్ ఇన్స్టిట్యూట్ రిసోర్స్ పర్సన్ రాజు మాట్లాడుతూ... ఎస్సై మరియు కానిస్టేబుల్ ఉద్యోగాలకు కావలసిన అర్హతల గురించి, పరీక్షా విధానం, సిలబస్, జోనులవారీగా ఉద్యోగాల సంఖ్య, ప్రణాళిక రూపకల్పన, ప్రాథమిక అంశాలపై అవగాహన కల్పించారు. ఆశావాహులైన కళాశాల విద్యార్థులకు నామమాత్రపు రుసుముతో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డాక్టర్ చంద్రమౌళి మాట్లాడుతూ...కళాశాలలో పోటీ పరీక్షల కై ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి పోటీ పరీక్షల శిక్షణకై విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి.నైనా దేవి, డాక్టర్ చంద్రమౌళి ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి

**ప్రజావాణిలో అధికారులకు**

**బొమ్మకల్ మాజీ సర్పంచ్ మారుతి వెంకటరెడ్డి వినతి**

**వాస్తవం : మాడుగులపల్లి:**




తన పదవీ కాలంలో గ్రామంలో పూర్తి చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి న్యాయం చేయాలని మాడ్గులపల్లి మండలం బొమ్మకల్ గ్రామ మాజీ సర్పంచ్ మారుతి వెంకటరెడ్డి అధికారులను కోరారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజావాణి అధికారికి ఆయన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మారుతి వెంకటరెడ్డి మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు తన హయాంలో బొమ్మకల్ గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే పలు అభివృద్ధి పనులను సొంత నిధులతో పూర్తి చేసి, రికార్డులు నమోదు చేయించినట్లు తెలిపారు అప్పట్లో పంచాయతీలో తగినంత బడ్జెట్ లేకపోవడంతో బిల్లుల చెల్లింపు నిలిచి పోయిందన్నారు. ప్రస్తుతం నిధులు మంజూరవుతున్నప్పటికీ, నూతన సర్పంచ్ సంతకాలు పెట్టకుండా కావాలని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై గతంలో (ఫిబ్రవరి 23న) దరఖాస్తు చేసినా అధికారుల నుంచి స్పందన లేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రికార్డులను పరిశీలించి తనకు రావలసిన బిల్లులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



వాస్తవం



# వేమూరి గెలుపు సూత్రాలు



## రేవంత్ మళ్లీ అధికారం అందుకోవడం కష్టమేనంట

### తేల్చేసిన ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి





కె.ఆర్ ఉన్నమాట

- గడిచిన ఎన్నికల గెలుపు క్రెడిట్ అంతా రేవంత్‌కే
- వచ్చే ఎన్నికల్లో ఓడిపోతే బాధ్యత నేతలదంట
- రాధాకృష్ణ వారానికో పొంతనలేని పలుకు

**వేమూరి ఈ వారం రాసిన కొత్తపలుకు సారాంశం ఒక్కటే..వచ్చే ఎన్నికల్లో మళ్లీ రేవంత్‌కు అధికారం దక్కడం అంత తేలికైన వ్యవహారం కాదని, అలాగే ఒకవేళ పార్టీ ఓడిపోతే దానికి రేవంత్ బాధ్యుడు కాదని, పార్టీలో ఉన్న అనైక్యత,గ్రూపు తగాదాలతోనే రేవంత్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకు రాలేకపోయారని ఇప్పటినుంచే జనాల్లో మెదళ్లలోకి విషపు రాతలను ఎక్కించే పనిలోకి వేమూరి దిగిపోయారని అర్థం చేసుకోవచ్చు.**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిగా ఉండాలంటే ఆంధ్రజ్యోతి సంస్థల అధిపతి వేమూరి రాధాకృష్ణ కొన్ని సూత్రాలు చెప్పారు. ముందుగా మొత్తం కాంగ్రెస్ పార్టీ రేంవత్ రెడ్డిని సొంతం చేసుకోవాలంట. కార్యకర్తల నుంచి నాయకుల వరకు అందరూ రేవంత్ నాయకత్వానికి జై కొట్టాలంట..అలా చేస్తే వచ్చే ఎన్నికల్లో మళ్లీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తారని ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ ప్రతీ వారం పలికే కొత్త పలుకులో ఈ వారం పలికారు. రెండోసారి అధికారంలోకి రావడం తెలుగునాట కష్టమని, చంద్రబాబు నాయుడు,వైఎస్ రాజశేఖర్ రెడ్డి,కేసీఆర్‌లు మాత్రమే పార్టీని రెండోసారి గెలిపించారని ఇందుకు అనేక కారణాలున్నాయని వేమూరి ఈ వారం తన కొత్త పలుకులో రాశారు.వారి మాదిరిగా రేవంత్ రెడ్డి కూడా రెండోసారి అధికారంలోకి రావాలంటే కాంగ్రెస్ అధిష్ఠానం అండదండలు రేవంత్‌కు బాగానే ఉన్నా.. రాష్ట్ర పార్టీలో మూడు వర్గాలుగా విడిపోయారని ఆ వర్గాలన్ని ఒక్కతాటిపైకి వచ్చి రాష్ట్రంలో ఉన్న క్యాడర్ అంతా రేవంత్‌కి జైకొడితేనే మరోమారు రేవంత్ ముఖ్యమంత్రి కుర్చీమీద కూర్చోగలుగుతారని వేమూరివారు సలహా ఇచ్చారు. రెండోసారి అధికారంలోకి రావడానికి, రాలేకపోవడానికి వేమూరి ఈ వారం రాసిన కొత్తపలుకులోని విశ్లేషణ చూద్దాం..

తెలుగునాట రెండో పర్యాయం అధికారంలోకి రావడం అంత ఆషామాషీ కాదు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖరరెడ్డి, రాష్ట్రం విడిపోయిన తర్వాత కేసీఆర్ మాత్రమే రెండో పర్యాయం అధికారంలోకి రాగలిగారు. 1995లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు 1999 ఎన్నికల్లో కూడా విజయం సాధించి అధికారంలోకి వచ్చి తొలుత రికార్డు సృష్టించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ సైతం రెండో పర్యాయం అధికారంలోకి రాలేకపోయారు. 1984లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎన్టీఆర్ 1989 ఎన్నికల్లో ఓడిపోయారు. ఇందుకు భిన్నంగా చంద్రబాబు రెండోసారీ ఎలా గెలవగలిగారంటే, అందుకు అనేక కారణాలు ఉన్నాయి. 1995--99 మధ్య కాలంలో చంద్రబాబుకు బలమైన ఎకో సిస్టం ఉండేది. పార్టీలో అసమ్మతికి తావు లేకుండా ఆయన అనేక జాగ్రత్తలు తీసుకొనేవారు. కార్యకర్తల నుంచి నాయకుల వరకు ప్రతి ఒక్కరూ ఆయనను నెత్తిన పెట్టుకున్నారు. 'మా చంద్రబాబు అంతటివారు ఇంతటివారు' అని శ్లాఘించేవారు. చంద్రబాబు కూడా అనేక వినూత్న కార్యక్రమాలతో ప్రజలకు చేరువయ్యారు. ఆయన తల్లి ఏమి పెట్టి పెంచారోకానీ చంద్రబాబుకు అన్ని తెలివితేటలు వచ్చాయని అప్పట్లో అనేక మంది వ్యాఖ్యానించేవారు. నాయకుడిని పెంచితే పార్టీకే లాభమని అప్పుడే రుజువైంది. చంద్రబాబు గురించి గొప్పగా ప్రచారం చేయడం వల్ల 1999 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి రాగలిగింది. 1999--2004 మధ్య కాలంలో చంద్రబాబు వైఖరిలో మార్పు రావడంతో పార్టీ శ్రేణులు కూడా ఆయనకు దూరమయ్యాయి. ఫలితంగా 2004 ఎన్నికల్లో ఓడిపోయారు. అనంతరం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రాజశేఖరరెడ్డిని కాంగ్రెస్ నాయకులు తమ సహజ లక్షణానికి దూరం జరిగి నెత్తిన పెట్టుకున్నారు. ప్రారంభంలో వ్యతిరేకించడానికి కొంతమంది ప్రయత్నించినా... అటు అధిష్ఠానాన్ని, ఇటు పార్టీ శ్రేణులను ఆకర్షించడంలో రాజశేఖరరెడ్డి సక్సెస్ అయ్యారు. అదే సమయంలో ఫీజుల చెల్లింపు, ఆరోగ్య శ్రీ వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను ఆకట్టుకున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే, కాంగ్రెస్ నాయకులు అందరూ ముక్తకంఠంతో ఆయన నాయకత్వాన్ని పొగిడేవారు. ఆయన గుణగణాలను పొగుడుతూ ఊరూ వాడా ప్రచారం చేశారు. ఈ కారణంగానే 2009 ఎన్నికల్లో ఆయన మళ్లీ అధికారంలోకి రాగలిగారు. చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ పెట్టి ఉండకపోయినా, తెలంగాణ రాష్ట్ర సమితితో టీడీపీ పొత్తు పెట్టుకొని ఉండకపోయినా 2009 ఎన్నికల్లో రాజశేఖరరెడ్డి ఓడిపోయి ఉండేవారన్న అభిప్రాయం ఇప్పటికీ ఉంది. దీన్ని బట్టి తెలుగునాట రెండోసారి అధికారంలోకి రావాలంటే ప్రజలను ఎంతగానో మెప్పించాలన్న వాస్తవం వెలుగులోకి వచ్చింది. ఇక కేసీఆర్ విషయానికి వద్దాం. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక కేసీఆర్ ప్రభుత్వంలో క్రమశిక్షణను తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. అవినీతిని, ముఖ్యంగా రాజకీయ అవినీతిని పూర్తిగా అరికట్టలేకపోయినా... కట్టడి మాత్రం చేయగలిగారు. కేసీఆర్ అంటే చండశాసనుడు అన్న అభిప్రాయం కలిగించారు. అదే సమయంలో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలను అమలు చేశారు. చంద్రబాబు, రాజశేఖరరెడ్డి వలె అప్పట్లో తెలంగాణ రాష్ట్ర సమితి శ్రేణుల నోట కేసీఆర్ అన్న మాట మాత్రమే వినిపించేది. కార్యకర్తల నుంచి నాయకుల వరకూ అందరూ ఆయన నాయకత్వాన్ని పెంచే పనిచేశారు. అంత చేసినా లోక్‌సభ ఎన్నికలతో పాటు శాసనసభ ఎన్నికలకూ కలిసి వెళితే గెలుస్తామన్న నమ్మకం కొరవడటంతో శాసనసభ ఎన్నికలు ఆరు నెలలు ముందుగా జరిగేలా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఒప్పించి ఆ ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. అయితే, ఈ ఒక్క కారణంగా మాత్రమే ఆయన రెండోసారి అధికారంలోకి రాలేదు. 2018 ఎన్నికల్లో తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకొని ఎన్నికల్లో పోటీచేశారు. ఈ పరిణామాన్ని తనకు అనుకూలంగా మలచుకున్న కేసీఆర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబును బూచిగా చూపించి, తెలంగాణ సెంటిమెంటును మళ్లీ రగిలించి ఆ ఎన్నికల్లో విజయం సాధించారు. ఆ తర్వాత చంద్రబాబువలె కేసీఆర్ కూడా రెండో పర్యాయం అధికారంలోకి వచ్చాక పార్టీ శ్రేణులకు దూరమయ్యారు. ఫలితంగానే ఈ ఇరువురు నాయకులు మూడోసారి అధికారంలోకి రాలేకపోయారు..ఇదీ రాధాకృష్ణ చేసిన విశ్లేషణ. అయితే ఈ విశ్లేషణలో కూడా చంద్రబాబు భజన కన్పిస్తూ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి గెలుపును తక్కువగా చేసి చూపించే పనే రాధాకృష్ణ చేశారు. చంద్రబాబు నాయుడు తన పాలనా దక్షతతోనే రెండోసారి అధికారంలోకి రాలేదు. బీజేపీతో పొత్తు పెట్టుకోవడంతోనే ఆయన రెండోసారి అధికారంలోకి వచ్చారనే విషయం మరువరాదు.ఈ విషయం వేమూరి ప్రస్తావించడు. ఎందుకంటే తన ఆరాధ్య దైవం చంద్రబాబును ఆకాశానికెత్తాలి కదా. ఇక ప్రజారాజ్యం పార్టీ లేకపోయి నా,చంద్రబాబుతో కేసీఆర్ పొత్తుపెట్టు కోకపోయినా వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండోసారి అధికారంలోకి వచ్చి ఉండేవారు కాదని వేమూరి అనడం పచ్చి అబద్ధం. ప్రజారాజ్యం పార్టీ ఉన్నా లేకున్నా ఖచ్చితంగా రెండోసారి వైఎస్ అధికారంలోకి వచ్చి ఉండేవారు. ఎందుకంటే వైఎస్ ప్రజారంజక పాలన సాగించి ప్రతీ ఇంటిలో ఓ దేవుడిలా ఆరాధించే నేత అయ్యారు. వైఎస్ ప్రవేశపెట్టిన పథకాలు ఇప్పటికీ ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా తొలగించలేకపోతున్నారంటే అర్థం చేసుకోవాలి.అదేవిధంగా ప్రతీ గ్రామంలో వైఎస్ పేరు పెట్టి పిలిచి పలకరించే కార్యకర్తలు ఉన్నారు. సీఎం అయిన తర్వాత కూడా వైఎస్‌ని కలవడం ఓ సామాన్య కార్యకర్తలు, ప్రజలకు కూడా తేలికైన వ్యవహారమే అంటే అర్థం చేసుకోవాలి వైఎస్ పార్టీలో ,జనంలో ఎంత పట్టును సాధించారో.ఈ విషయాలను మరచి ప్రతీ సారీ అవకాశం చిక్కినప్పుడల్లా వైఎస్ కీర్తి ప్రతిష్ఠలను తగ్గించే కుట్ర రాతలకు వేమూరి పాల్పడతుండటం గమనార్హం. అసలు ఇన్నేండ్ల సుదీర్ఘ పాలనలో ఒక్క పథకం కూడా చంద్రబాబు మార్క్ లేదన్న విషయం వేమూరి తెలుసుకోవాలి. అవకాశ వాద రాజకీయాల్లో ఆరి తేరిన చంద్రబాబు నాయుడు గాలి ఎటు ఉంటే అటు పొత్తులతో ఆ గాల్లో అధికారాన్ని అందుకోవడమే తెలుసు.ఒక్కసారి కూడా స్వంతంగా పార్టీని గెలిపించలేకపోయిన చరిత్ర చంద్రబాబుది. తాజాగా కూడా ఏపీలో జనసేన, బీజేపీ వంటి పార్టీల పొత్తుతో మాత్రమే గెలుపొందారన్నది వేమూరి తెలుసుకోవాలి.మాటలు ఎక్కువ చేతలు తక్కు.చెప్పేది ఒకటి చేసేది మరొకటి అనేది చంద్రబాబు రాజకీయం.ఇలాంటి రాజకీయాలతో, మీడియాల బలంతో బాబు రాజకీయం కొనసాగతున్న విషయాన్ని వేమూరి ఎక్కడా చెప్పరు.ఎందుకంటే పచ్చి అబద్ధాలను పదేపదే రాస్తే అవే నిజాలు అయిపోతాయనే ప్రాథమిక సూత్రాన్ని వంటబట్టించుకున్న మీడియాలకు తెలుగునాట తక్కువ లేవు కదా? అయితే చంద్రబాబు, వైఎస్,కేసీఆర్‌లు రెండోసారి అధికారంలోకి వచ్చారని, ఇప్పుడు రేవంత్ కూడా రెండోసారి అధికారంలోకి రావాలంటే యావత్ పార్టీ మొత్తం రేవంత్‌కు జై కొట్టాలని వేమూరి బహిరంగంగా చెప్పడం గమనార్హం. నేతలకి,పార్టీ క్యాడర్‌ని కలుపుకుని ఐక్యంగా ఉంచడంలో రేవంత్ విఫలమయ్యారనే విషయం వేమూరి వారు చెప్పరు.పైగా తప్పు రేవంత్‌ది కాదు..ఆయనకు అందరూ మద్దతు ఇవ్వాలని సలహా ఇస్తున్నారు.ఇంకో అంశం కూడా వేమూరి ప్రస్తావించారు.రేవంత్ రెడ్డి లేకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉండేది కాదని. అయ్యా వేమూరి వారు..రేవంత్ ఉన్నా లేకున్నా గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి ఉండేది.కాంగ్రెస్ గెలుపులో రేవంత్ పాత్ర అంతంత మాత్రమే. ఆయనతోనే పార్గీ గెలవలేదు.నాటి పదేండ్ల బీఆర్ఎస్ మీద ప్రజల్లో వచ్చిన వ్యతిరేకత మూలంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయ తీరాలకు చేరింది.ఈ విషయం మరచి పదేపదే రేవంత్ ఒక్కడే గొప్ప నాయకుడు అన్నట్లు వేమూరి చెప్పడం రేవంత్‌ని గొప్పనాయకుడిగా జనం అనుకోవాలని చేసే ప్రయత్నమే. రేవంత్ కన్నా కాంగ్రెస్‌లో సమర్థులైన నేతలు అనేక మంది ఉన్నారు.అంతెందుకు రేవంత్ మంత్రివర్గంలోనే ఉన్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వంటివారికి విషయ పరిజ్ఞానం,సమయ స్ఫూర్తి, జనంలో మమేకమయ్యే లక్షణాలు అనేకం రేవంత్‌కన్నా అధికంగా ఉన్న విషయాన్ని వేమూరి తెలుసుకోవాలి. అదేవిధంగా పార్టీలో అనేక మంది పార్టీకోసం శ్రమించి పార్టీ సిద్ధాంతాలను వంటబట్టించు కున్నవారు అవకాశాలు రాక అలానే ఉండిపోయారు.రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వచ్చిన తర్వాత ఆయనకు పీసీసీ అధ్యక్షపదవి రావడానికి ఏ లాబీయింగ్ పనిచేసిందో అందరికన్నా వేమూరికే బాగా తెలుసు.ఈ విషయాలను వేమూరి చెప్పరు.తెలంగాణ సీఎం రేవంత్‌కు అదిష్ఠాన అండదండలు పుష్కలంగా ఉన్నాయని ఈ వారం వేమూరి కొత్తపలుకు పలకడం విడ్డూరం.ఇదే రాధాకృష్ణ కొన్ని నెలల క్రిందట రేవంత్‌కు అధిష్టానం అండదండలు లేవని, మంత్రులే సహకరించడం లేదని రాశారు. రేవంత్ ఒక్కడే కష్టపడుతుంటే మంత్రులు రేవంత్‌కు మోకాలడ్డుతున్నారని,ఇందుకు అధిష్ఠానం కూడా సహకరిస్తోందంటూ వేమూరి ఆ కథనంలో తెగ బాధపడ్డారు. ఇప్పుడేమో అధిష్ఠానం రేవంత్‌కు మద్దతుగా నిలుస్తోందని రాయడం గమనార్హం. ఇలా తమకు నచ్చినట్లు జరిగితే ఒకలా..నచ్చనట్లు జరగక పోతే ఇంకోలా రాయడం ఏ రకమైన పాత్రికేయమో రాధాకృష్ణకే తెలియాలి. రెండోసారి అధికారంలోకి రావడానికి ఏవో సిద్ధాంతాలు,ఫార్ములాలు చెబుతున్న వేమూరి అసలు విషయం మర్చిపోయారు.ఎవరికీ దక్కని ముఖ్యమంత్రి అవకాశం రేవంత్‌కు చిక్కింది. కుర్చీ ఎక్కి మూడేండ్లు పూర్తికావస్తోంది.ఈ మూడేండ్ల కాలంలో రేవంత్ రెడ్డి అనేక తప్పిదాలు చేశారు.పాలన మీద పూర్తిస్థాయి పట్టు సాధించలేకపోయారు. అనేక దుందుడుకు చర్యలతో కావాల్సినంత అప్రతిష్టను మూటగట్టుకున్నారు.మేం ఏస్తామో? ఏం చేయలేమో చెప్పాల్సిందిపోయి నిత్యం మాజీ సీఎం కేసీఆర్‌ని తిట్టడానికే రేవంత్ సమయం వృథా చేసుకున్నారు.కేసీఆర్ మీద రేవంత్ ఉపయోగిస్తున్న భాష విషయంలో స్వంత పార్టీ నేతలే కాక సహచర మంత్రుల్లో కూడా అసంతృప్తి ఉంది.ఈ విషయంలో జనాల్లో రేవంత్ వ్యవహార శైలి మీద వ్యతిరేక చర్చ ఉంది.ఒక ముఖ్యమంత్రి పీఠం మీద కూర్చుని ఇలాంటి భాషను ఉపయోగించడంపైన జనాల్లో అభ్యంతరం ఉంది. అయితే ఎవరు ఏం అనుకుంటే నాకేంటి? అనే తరహాలో రేవంత్ తన వ్యవహార శైలి మార్చుకోవడం లేదు.భహిరంగ సభల్లో ఆవేశపూరిత ప్రసంగాలు ..సినిమా డైలాగ్‌లు కొంతమంది కార్యకర్తలను చప్పట్లు కొట్టించడానికి పనికొస్తుందేమో కానీ ఓట్లను రాల్చవు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ గెలవాలంటే పార్టీలో ఉన్న వారంతా రేవంత్‌కు జై కొట్టాలనే సూత్రాలు కాదు..ఇచ్చిన హామీల అమలుతోపాటు ఈ మూడేండ్ల కాలంలో సాధించిన పనుల తీరు, జనం సంతృప్తి చెందిన అంశాల మీద ఓటింగ్ జరుగుతుందనేది వేమూరి తెలుసుకోవాలి. ఇప్పటికే జనంలో రేవంత్ పాలనా తీరుపైన పెదవి విరుపులున్నాయి. ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో చాలామంది అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు డిపాజిట్లు గల్లంతే.ఒక్కటి మాత్రం నిజం..గడిచిన ఎన్నికల్లో రేవంత్ మూలంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని చెప్పడంలో నిజం లేదు కావచ్చు..కానీ వచ్చే ఎన్నికల్లో మాత్రం రేవంత్ మూలంగానే కాంగ్రెస్ పార్టీ దారుణ ఓటమి చెందుతుందన్నది నూటికి నూరు శాతం నిజం. వేమూరి రాధాకృష్ణ గెలుపు క్రెడిట్ మొత్తం రేవంత్‌కు ఇస్తున్నారు.మరి రేపటి రోజున ఓటమి పాపం అంతా రేవంత్‌కే ఇస్తారో లేక పార్టీ ఇతర నేతల అనైక్యత వల్ల పార్టీ ఓడిపోయిందని, అధిష్ఠానం రేవంత్‌కు సరిగ్గా అధికారాలు ఇవ్వకపోవడం మూలం గానే రేవంత్ ఓడిపోయారంటూ కొత్త పలుకులు పలకడం చూడబోయే పరిణామమే.అయితే వేమూరి మాత్రం రేవంత్‌కు మేలు చేయబోయి మళ్ళీ పెద్ద దెబ్బవేశాడు.ఈ ఐదేండ్లు రేవంత్ సీఎం కుర్చీలో పూర్తికాలం ఉంటారని, మళ్లీ గెలవడం అంత తేలిక కాదని ఇప్పుడే తేల్చిపారేయడం గమనార్హం. ఒక పక్కన రేవంత్ వచ్చే ఎన్నికల్లో గెలిచేది మేమే..పదేండ్లు నేనే సీఎం అంటూ పదేపదే సవాళ్లు విసురుతుంటే వేమూరి రాధాకృష్ణ మాత్రం రెండోసారి అధికారంలోకి రావడం రేవంత్‌కు అంత తేలికైన వ్యవహారం కాదని అంటూ కొత్త పలుకు పలికి పరోక్షంగా రేవంత్ ఓటమిని ఖాయం చేశారు.గడిచిన ఎన్నికల్లో ఒంటి చేత్తో కాంగ్రెస్‌ని రేవంత్ గెలిపించారని చెబుతూ..వచ్చే ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్ గెలవాలంటే పార్టీలో ఉన్న నేతలు, క్యాడర్ అంతా తలా ఓ చేయి వేయాలంటూ వేమూరి వింత పలుకు పలుకుతున్నారు.అన్ని అవకాశాలు ఇచ్చి,ముఖ్యమంత్రి పీఠం మీద కూర్చుండబెట్టి,ప్రశ్నించినవారిని పార్టీ నుంచి,ప్రభుత్వం నుంచి గెంటివేస్తూ కావాల్సినంత స్వేచ్ఛ ఇస్తే రెండోసారి అధికారంలోకి పార్టీని తీసుకురాకపోతే అది నేత వైఫల్యమే అవుతుంది. మరి ఆ వైఫల్యం కేవలం రేవంత్ రెడ్డిదే.మరి ఈ విషయం సూటీగా చెప్పాల్సిన వేమూరి రాధాకృష్ణ డొంక తిరుగుడు రాతలు రాయడం ఎవరి మెప్పుకోసమే.అయితే వేమూరి ఈ వారం రాసిన కొత్తపలుకు సారాంశం ఒక్కటే..వచ్చే ఎన్నికల్లో మళ్లీ రేవంత్‌కు అధికారం దక్కడం అంత తేలికైన వ్యవహారం కాదని, అలాగే ఒకవేళ పార్టీ ఓడిపోతే దానికి రేవంత్ బాధ్యుడు కాదని, పార్టీలో ఉన్న అనైక్యత,గ్రూపు తగాదాలతోనే రేవంత్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకు రాలేకపోయారని ఇప్పటినుంచే జనాల్లో మెదళ్లలోకి విషపు రాతలను ఎక్కించే పనిలోకి వేమూరి దిగిపోయారని అర్థం చేసుకోవచ్చు.

......................

**మానసాని కృష్ణా రెడ్డి**
**9618616110**
**8074124190**

............

# క్షమాపణ చెప్పేదాకా వదలం

**మహిళా ఎమ్మెల్యేలపై దాడికి సీఎం రేవంత్‌దే బాధ్యత**

**ఇదేనా ఇందిరమ్మ రాజ్యం? ఇదేనా ప్రజాపాలన?**

**కాంగ్రెస్ సర్కార్ 1,000 రోజుల వైఫల్యాలను ఎండగడుతామనే భయంతోనే అడ్డుకుంటున్నరు**

**రాహుల్‌గాంధీకి ఒక రూల్.. మాకొక రూలా?**

**దాడి చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**సీఎంపై మాట్లాడితే మైకివ్వననే హక్కు స్పీకర్‌కు లేదు**

**ఏకపక్షంగా ఉన్న సభాపతిపై అవిశ్వాసం పెడుతం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్, సెప్టెంబర్ 7 : మహిళా శాసన సభ్యులు, మాజీ మంత్రులు, సీనియర్ శాసన సభ్యులపై సోమవారం జరిగిన అక్రమ దాడి, దాష్టీకానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే ముమ్మాటికీ బాధ్యత వహించాలని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. మహిళా ఎమ్మెల్యేలు అని కూడా చూడకుండా వారి చీరలు లాగడం, గొంతులు పట్టుకోవడం, జుట్టు లాగుతూ దాడి చేయడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తంచేశారు. మహిళా శాసనసభ్యులపై పోలీసులు ఇంత దారుణంగా వ్యవహరించిన తీరు చూస్తే ఎవరికైనా కన్నీళ్లు వస్తాయని ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి, ఆయన పోలీసు బలగం ఎంత దుర్మార్గంగా, ఎంత కిరాతకంగా వ్యవహరించిందో రాష్ట్రం, దేశమంతా చూసిందని తెలిపారు. ఈ దమనకాండకు ముఖ్యమంత్రి హోదాలో, హోంమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డే బాధ్యత వహించాలని స్పష్టంచేశారు. తక్షణమే సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్టేది లేదని తేల్చిచెప్పారు. తెలంగాణభవన్‌లో సోమవారం శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, ఎమ్మెల్యే విజయుడుతో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఓవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రాజకీయాల్లో పురుషాధిక్యతను దాటుకొని మహిళలు ముందుకు రావాలని మాట్లాడుతుంటే.. మరోవైపు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే మహిళా శాసన సభ్యులపై దాడులు చేయిస్తున్నదని విమర్శించారు. రాహుల్‌గాంధీ రాజకీయాల్లోకి రాకముందే తమ మహిళా శాసనసభ్యులు అనేక పదవులు అలంకరించి, వాటికి వన్నెతెచ్చి, రాజకీయాల్లో అజాతశత్రువులుగా నిలిచారని గుర్తుచేశారు. అలాంటి మహిళా నేతలపైనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో పోలీసులు దాష్టీకానికి పాల్పడ్డారని మండిడ్డారు. హోంమంత్రిగా పనిచేసిన సబితాఇంద్రారెడ్డి గొంతును ఒక మగ పోలీస్ పట్టుకోవడం రాష్ట్రమంతా చూసిందని చెప్పారు. గతంలో మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రిగా పనిచేసిన సునీతాలక్ష్మారెడ్డితో కూడా దారుణంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తంచేశారు. సమయానికి ఎమ్మెల్యే కోవా లక్ష్మి అక్కడ లేకుంటే మాజీ మంత్రి గ్రిల్స్ మీద పడిపోయే ప్రమాదం ఉండేదని ఆందోళన వ్యకంచేశారు. మహిళా సభ్యులు కన్నీరు పెట్టుకొనే పరిస్థితిని ఈ ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు సంబంధించి ఫొటోలను మీడియాకు చూపించారు. మహిళా శాసనసభ్యులకు జరిగిన అవమానం, దాష్టీకాన్ని చూసిన తర్వాత ఎవ్వరైనా కన్నీళ్లు పెట్టుకుంటారని, ఈ దుశ్శాసన పర్వం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్‌రెడ్డి తనకు తెలిసిన అటెన్షన్ డైవర్షన్ రాజకీయాలను మొదలుపెట్టారని విమర్శించారు.



రేవంత్‌రెడ్డికి డిస్ట్రక్షన్ (విధ్వంసం), డిస్ట్రాక్షన్ (దృష్టి మళ్లించడం), డైవర్షన్ (పక్కదారి పట్టించడం).. ఈ మూడే తెలుసని కేటీఆర్ మండిపడ్డారు. ఈ రోజు కూడా అసెంబ్లీ డైవర్షన్ డ్రామా మొదలుపెట్టారని ఆక్షేపించారు. అసలు జరిగిన దాడి, మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన అవమానంపై సమాధానం చెప్పకుండా తమ ఎమ్మెల్సీ తాతా మధుపై అనని మాటలను ఆపాదించి అంశాన్ని పకదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో తమకు ఉన్న నిరసన తెలిపే హకు మేరకు ఉదయం టీషర్టులు ధరించి అసెంబ్లీకి వెళ్తే పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. ఇదే తరహా టీషర్టులు ధరించి, నినాదాలు చేస్తూ పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలు, రాహుల్‌గాంధీ కూర్చున్నప్పుడు వారిని ఎకడా అడ్డుకోలేదని గుర్తుచేశారు. లోక్‌భలో ఉన్న నిబంధనలే రాష్ట్ర శాసనసభలోనూ ఉంటాయని, కానీ తెలంగాణలో మాత్రం కొత్తగా కొన్ని నిబంధనలు వచ్చినట్టుగా ఉన్నదని ఎద్దేవాచేశారు. ఏ రూల్ ప్రకారం.. అడ్డుకుంటున్నారని పోలీసు అధికారులను అడిగితే టీషర్టులపై అభ్యంతరకర నినాదాలున్నాయని చెప్పారని ఆక్షేపించారు. 'స్పీకర్ ఆదేశాల మేరకే మిమ్మల్ని అడ్డుకుంటున్నాం' అంటూ పోలీసులు తమను అడ్డుకున్నారని, దాడిచేశారని విమర్శించారు. కేవలం 1,000 రోజుల కాంగ్రెస్ పాలనలోని హామీల వైఫల్యాన్ని, పరిపాలనా వైఫల్యాన్ని సభలో ఎండగడుతామనే భయంతోనే తమ పార్టీ ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి రానివ్వకుండా ప్రభుత్వం అడ్డుకున్నదని చెప్పారు. ఇందుకోసం పోలీసులతో దాడులు చేయించారని మండిపడ్డారు. ఏది కరెక్టో, ఏది కాదో నిర్ణయించేది పోలీసులు ఎలా అవుతారని ప్రశ్నించారు. 'రాహుల్‌గాంధీకి ఒక రూలు.. మాకు మరోరూలు ఉంటుందా?? అని నిలదీశారు. దీనిపై స్పీకర్ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో స్పీకర్ చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ గుర్తుచేశారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వనని గతంలో స్పీకర్ చెప్పిన విషయాన్ని ప్రస్తావి స్తూ.. ముఖ్యమంత్రి కూడా సభలోని ఇతర సభ్యు ల మాదిరిగానే ఒక శాసనసభ్యుడేనని గుర్తించాలని చెప్పారు. సభానాయకుడైనప్పటికీ ఆయనకు ప్రత్యే క అధికారాలు ఏమీ ఉండవనే ప్రాథమిక విషయాన్ని స్పీకర్ గుర్తించాలని సూచించారు. ప్రజల తరఫున ప్రభుత్వాన్ని నిలదీయడం, ప్రభుత్వ అవినీతి, అరాచకాలను ప్రశ్నించడం కోసమే ప్రజాప్రతిపక్షం ఉన్నదని చెప్పారు. అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని పొగుడుతూ బాకాలు ఊదుకోవచ్చని, అది తమకు అవసరం లేదని, కానీ ప్రజల తరఫున గొంతు వినిపించడం, వారి సమస్యలు, ఆవేదన, బాధను సభ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయడమే తమ బాధ్యత అని చెప్పారు. స్పీకర్ పక్షపాతంతో వ్యవహరించడం తగదని, అందరి పక్షాన ఆయన నిలబడాలని, అందరి హక్కులను కాపాడాలని కోరారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైకు ఇవ్వననే హక్కు స్పీకర్‌కు ఉండబోదని స్పష్టంచేశారు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న స్పీకర్‌పై కూడా అవిశ్వాస తీర్మానం పెట్టే అంశాన్ని కూడా పరిశీలిస్తామని తెలిపారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో 1,000 రోజుల వైఫల్య పాలన, 420 గ్యారెంటీలు, హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారెంటీల అమలు వైఫల్యాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని భయపడుతున్నారని కేటీఆర్ తెలిపారు. అందుకే ఇంత దౌర్జన్యంగా, దుర్మార్గంగా, అరాచకంగా ప్రభుత్వం వ్యవహరించిందని ఆరోపించారు. ఈ దారుణానికి రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పే వరకు వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలి

**తోకల శ్రీనివాస్ రెడ్డి**

**వాస్తవం : రాజేంద్రనగర్**

పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థుల ఉన్నత విద్యకు ఎంతో కీలకమైన ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పిలుపుమేరకు సోమవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో ఆయన నియోజకవర్గ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీని వాస్ రెడ్డి మాట్లాడుతూ...ఒకవైపు రైతులను, మధ్యతరగతి ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు విద్యార్థుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు చెల్లించాల్సిన సుమారు 1500 కోట్ల ఫీజు బకాయిలను చెల్లించకుండా తాత్సారం చేయడం సిగ్గుచేటు అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తే చేతకాని ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని ఆరోపించారు. ప్రజల తరపున విద్యార్థుల తరపున ప్రశ్నించే హక్కును ప్రభుత్వం గౌరవించాలని సూచించారు. నిధుల విడుదల విషయంలో విద్యార్థులకు



న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డిని అసెంబ్లీ ప్రాంగణంలో అరెస్టు చేసిన పోలీసులు గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ కార్యక్రమంలో పాండు యాదవ్, అడికె జనార్దన్, సంతు గౌడ్, మధుసూదన్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ఏజెన్సీలో అవినీతి

**వాస్తవం : వలిగొండ**

వలిగొండ మండల కేంద్రంలోని సుమేధ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వద్ద సిలిండర్ తీసుకొని బరువు తక్కువగా ఉన్నది అనే సందేహంతో వినియోగదారుడు అయిన బీజేపీ జిల్లా సీనియర్ నాయకుడు బంధారపు రాములు గ్యాస్ ఆఫీస్ దగ్గరికి వెళ్లి ఏజెన్సీ సిబ్బంది ముందే తనిఖీ చెయ్యగా 2.50 కిలోల బరువు తక్కువ రావడం జరిగింది. సిలిండర్‌లో ఎటువంటి సమస్య లేదు అని మాకు ఎం తెలియదు ఇండియన్ గ్యాస్ కంపెనీ నుండి అలానే వస్తుంది అని మేనేజర్ తెలియజేసారు. సాధారణంగా సిలిండర్ డెలివరీ సమయంలో బరువు పరిశీలించిన తర్వాతే విని యోగదారులకు అందించాల్సి ఉన్నప్పటికీ, చాలా సందర్భాల్లో తూకం వేయకుండానే సిలిండర్‌ను ఇంటి వద్ద దింపి వెళుతున్నారు చెప్పగా మేనేజర్ వంశీ నిర్లక్ష్య ధోరణికి వ్యక్తం చేశారు. 2 గంటల నిరీక్షణ తరు వాత తనిఖీ చెయ్యడానికి అని రాకేష్ అనే వ్యక్తి వచ్చి తనిఖీ చేసి వచ్చుర్ బాగోలేదు అని చెప్పాడు. మెకానిక్ మండలంలో సిలిండర్లు డెలివరీ చేసే వ్యక్తి ఒక్కరే కావడం గమనార్హం. నిజానికి మండలంలోని దళారులు ఏజెన్సీ కూటమిగా అయి అవినీతికి పాల్పడుతున్నారు. ఆఫీస్ 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలకు ఎటువంటి డెలివరీ చార్జీలు తీసుకోకూడదు అయిన కానీ ప్రజల వద్ద దౌర్జన్యంగా తీసుకుంటు



న్నారు. ప్రజలకు నిత్యవసరం అయిన గ్యాస్ ఏజెన్సీలో ఎంతో కాలంగా జరుగుతున్న అవినీతిపై అధికారుల నిర్లక్ష్య ధోరణి గురించి ప్రజల్లో ఎన్నో అనుమానాలు ఏర్పడుతున్నాయని అని అన్నారు.

# తొలిరోజే రణరంగం

**స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధు అనుచిత వ్యాఖ్యలు**

**తొలిరోజే అసెంబ్లీ గేటు వద్ద తోపులాట.. ఉద్రిక్తత**

**నల్ల దుస్తులపై నినాదాలతో వచ్చిన బీఆర్ఎస్ సభ్యులను అడ్డుకున్న పోలీసులు.. తీవ్ర వాగ్వాదం**

**టీ షర్టు విప్పేసి బనియన్‌తో హరీశ్‌రావు నిరసన**

**ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలతో స్పీకర్ మనస్తాపం.. చర్చకు కాంగ్రెస్ సభ్యుల పట్టు**

**తాతా మధు బర్తర్‌ఫకు సీఎం రేవంత్ ప్రతిపాదన**

**సభలో మద్దతు తెలిపిన బీజేపీ, ఇతర పార్టీలు**

**బర్తర్‌ఫ్‌కు మండలి చైర్మన్‌ను కోరుతూ నేడు తీర్మానం**

**మండలి చైర్మన్‌కు కాపీ.. చర్య తీసుకునే చాన్స్**

శాసనసభ వర్షాకాల సమావేశాల సందర్భంగా తొలిరోజే రణరంగాన్ని తలపించింది! ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు రాసి ఉన్న నల్ల దుస్తులు ధరించి, ప్లకార్డులు పట్టుకుని బీఆర్ఎస్ సభ్యులు అసెంబ్లీకి వచ్చారు! స్పీకర్ ఆదేశాల మేరకు లోపలికి అనుమతించేది లేదని, చొక్కాలు మార్చుకుని రావాలని పోలీసులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, అసెంబ్లీ గేటు బయట పోలీసులు, బీఆర్ఎస్ సభ్యుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదాలు, తోపులాటలు జరిగాయి! పలుమార్లు ఉద్రిక్తత చోటు చేసుకుంది. హరీశ్‌రావు చొక్కా విప్పేసి సభలోకి వెళ్తానని పట్టుబట్టాం. పోలీసులపై పలువురు బీఆర్ఎస్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు పోలీసులపై మండిపడ్డారు. "మమ్మల్ని అడ్డుకోవాలని ఆ స్పీకర్ గాడు చెప్పాడా!? ఏ లం.. కొడుకు మీకు అధికారం ఇచ్చింది!?" అంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇక, తన ముఖం, చేతులపై పోలీసులు రక్కేశారని కేటీఆర్ ఆరోపిస్తే.. తన చీర లాగేశారని సునీతా లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనను మెడపట్టి గెంటేశారని, జుట్టు పట్టుకుని లాగారని సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. మరోవైపు, తాతా మధు వ్యాఖ్యతో అసెంబ్లీకి ముందు స్పీకర్ మనస్తాపానికి గురయ్యారు. ఈ అంశంపై సభలో చర్చకు కాంగ్రెస్ సభ్యులు పట్టుబట్టారు. దళిత స్పీకర్‌ను అవమానించిన తాతా మధును ఎమ్మెల్సీ సభ్యత్వం నుంచి బర్తరఫ్ చేయాల్సిందేనని సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ప్రతిపాదించారు. ఇందుకు బీజేపీ సహా మిగిలిన పార్టీలు మద్దతు పలికాయి. తాతా మధు తీరును బీజేపీ ఖండించింది. ఆయనను బర్తరఫ్ చేయాలని మండలి చైర్మన్‌ను కోరుతూ మంగళవారం శాసనసభ తీర్మానాన్ని ఆమోదించనుంది. దానిని మండలి చైర్మన్‌కు పంపనుంది. దాని ఆధారంగా ఆయన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కాగా, స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కేసీఆర్ ఫాంహౌజ్ ఎదుట దళిత సమాజం మంగళవారం చావు డప్పు కొడుతుందని ప్రభుత్వ విప్ వేముల వీరేశం ప్రకటించారు.

# అనే జ్యోతికి భారత్ గురు రత్న అవార్డు ప్రదానం

**విద్యారంగంలో విశిష్ట సేవలకు అరుదైన గౌరవం**

**వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కేజీవీబీలో సీఆర్టీ తెలుగు ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తున్న అనే జ్యోతికి ప్రతిష్ఠాత్మక "భారత్ గురు రత్న" అవార్డు లభించింది.రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆమెకు ఈ అవార్డును అందజేశారు.జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని,భారతదేశ తొలి ఉపరాష్ట్రపతి,మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 6, 2026న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో,చైర్మన్ పట్నం కమల మనోహర్ నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జి.ఎస్. శ్రీనివాస్,పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి తదితర ప్రముఖులు హాజరయ్యారు. విద్యా




రంగంలో అనే జ్యోతి అందిస్తున్న అంకితభావ సేవలు, విద్యార్థుల అభ్యున్నతికి చేస్తున్న విశిష్ట కృషిని గుర్తించి ఆమెకు ఈ ప్రతిష్ఠాత్మక "భార త్ గురు రత్న" అవార్డును ప్రదానం చేశారు.ఈ సందర్భంగా అనే.జ్యోతికి పలువురు ఉపాధ్యాయులు,విద్యార్థులు,స్నేహితులు అభినందనలు తెలిపారు.

# జీవో 97 రద్దు చేయాలి



**బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరుశురాం ఆర్ డి వో కు వినతిపత్రం ఇచ్చిన నాయకులు**

**వాస్తవం : హుస్నాబాద్ :**

జీవో 97 ను రద్దు చేయాలని కోరుతూ బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరుశురాం ఆధ్వర్యంలో హుస్నాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులచే కలిసి సోమవారం ఆర్డీవో కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పరశురామ్ మాట్లాడుతూ...జీవో 97 వల్ల పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని, పాలిటెక్నిక్ విద్యార్థులకు భరోసా కల్పించి ఉన్నత చదువులకు ప్రోత్సహించే విధంగా విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ కార్యక్రమాలు కొనసాగాలి కానీ విద్యార్థులు ఆందోళన చెందే విధంగా చీకటి జీవోలు తీసుకువచ్చి విద్యార్థులను ఇబ్బంది పెడితే బీఆర్ఎస్వి చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. విద్యార్థులకు అండగా ఉండి వారి సమస్యలు పరిష్కరించే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చే విధంగా కార్యక్రమాలు కొనసాగుతాయని, జీవో 97 రద్దు చేసే వరకు విద్యార్థులచే కలిసి ఆందోళనలు తీవ్రతరం చేస్తామని,తక్షణమే జీవో 97ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, బీఆర్ఎస్వి యూత్ నాయకులు పుల్లూరి అమర్ శ్యామ్,బొజ్జ హరీష్, కాయత రాజేందర్ రెడ్డి, కందుకూరి సతీష్ ,కనగండ్ల హరీష్ ,మోహన్ నాయక్ , ఖైరి రామస్వామి గోపగోని అరవింద్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**దళిత స్పీకర్‌ను దూషించిన బీఆర్ఎస్ నేత**

# క్షమాపణ చెప్పాల్సిందే

**నల్లవు దుర్గాప్రసాద్**

**రాజ్యాంగ పదవికే అవమానం: స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అసభ్య వ్యాఖ్యలను ఖండించిన టీపీసీసీ**

**చర్ల : వాస్తవం**




తెలంగాణ శాసనసభ స్పీకర్, దళిత నాయకులు గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లవు దుర్గా ప్రసాద్ అన్నారు.ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైన రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న స్పీకర్ పై వ్యక్తిగతంగా, అసభ్య పదజాలంతో దూషించడం ప్రజాస్వా మ్య విలువలకు విరుద్ధమని ఆయన మండిపడ్డారు. రాజకీయ విమర్శలు సహజమే అయినా వ్యక్తిగత దూషణలకు దిగడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు.బాధ్యతాయుతమైన ప్రజా ప్రతినిధిగా ఉండాల్సిన తాతా మధు ఇలా వ్యవహరించడం దురదృష్టకరమని, వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని స్పీకర్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగ పదవులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాజకీయాల్లో హుందాతనం పాటించాలని హితవు పలికారు.

**ప్రతి రైతు తమ పంటలను**

# ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి

**వాస్తవం : మాడుగుల**

మాడుగుల మండలంలోని మాడుగుల,కొలుకులపల్లి గ్రామాలలో డిజిటల్ క్రాప్ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి రైతు వేసిన పంటలను ఆన్లైన్లో పంట నమోదు చేస్తున్నారు ఈ కార్యక్రమాన్ని డిజిటల్ క్రాఫ్ట్ సర్వే వాలంటీర్లు వ్యవసాయ విస్తరణ అధికారి పర్యవేక్షణలో ప్రతి గ్రామంలో రైతులు వేసిన పంట లను ఆన్లైన్లో నమోదు చేస్తున్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా తమ పంటలను నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి కోరారు ఇట్టి కార్యక్రమం ఈనెల 30 వరకు కొనసాగుతుందని తెలిపారు.ఇట్టి సర్వేను మండల వ్యవసాయ అధికారి అరుణకుమారి పరిశీలించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు.ప్రసన్న సుజాత. రైతులు అన్నిపాక జంగయ్య యాదయ్య జోజి రెడ్డి, వాలంటీర్లు శ్రవణ్ దేవేందర్ పాల్గొన్నారు.

# 1000 రోజుల పాలనపై ప్రశ్నిస్తే పోలీసులతో అడ్డుకుంటారా

**కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై**
**మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఆగ్రహం**

**వాస్తవం, హుస్నాబాద్ :**

1000 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీ వేదికగా ప్రశ్నించేందుకు ప్రయత్నిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులతో అడ్డుకోవడాన్ని హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యుడు వొడితల సతీష్ కుమార్ తీవ్రంగా ఖండించారు.ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను అసెంబ్లీకి రాకుండా అడ్డుకోవడం అంటే ప్రజల గొంతును అడ్డుకోవడమే అన్నారు. 1000 రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా పోలీసులను ప్రయోగించడం సిగ్గుచేటు అని మండిపడ్డారు.ప్రజల సమస్యలను చర్చించాల్సిన అసెంబ్లీని ప్రశ్నలకు వేదికగా మార్చకుండా, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రజల హక్కులను, ప్రతిపక్షం ప్రశ్నించే హక్కును కాలరాసే అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేశారు.అసెంబ్లీ వద్ద మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై కూడా వొడితల సతీష్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా ఎమ్మెల్యే అని కూడా చూడకుండా ఆమెను పోలీసులు దురుసుగా ఈడ్చుకెళ్లిన ఘటన తీవ్రంగా ఖండించదగినదని పేర్కొన్నారు.మహిళా ప్రజాప్రతినిధి పట్ల కనీస గౌరవం, మర్యాద లేకుండా పోలీసులు వ్యవహరించడం అత్యంత దారుణమని, మహిళలకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వమే ఒక మహిళా ఎమ్మెల్యే పట్ల ఇలాంటి ప్రవర్తనను అనుమతించడం సిగ్గుచేటు. ఇదేనా కాంగ్రెస్ సర్కార్ మహిళలకు ఇచ్చే గౌరవం? అని ప్రశ్నించారు.ముఖ్యంగా మహిళా ఎమ్మెల్యేలు, మహిళా ఎమ్మెల్సీల పట్ల కూడా పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్రంగా అభ్యంతరకరమని అన్నారు. మహిళా ప్రజాప్రతినిధులు అని కూడా చూడకుండా అడ్డుకోవడం, వారి హక్కులను హరించడం ఏమాత్రం సమర్థనీయం కాదని పేర్కొన్నారు.వెయ్యి రోజుల పాలనపై లెక్కలు అడిగితే పోలీసుల్ని అడ్డుపెట్టుకోవడం కాదు. ప్రజలకు సమాధానం చెప్పాలి. హామీలు ఎందుకు అమలు కాలేదో చెప్పాలి. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకను నొక్కాలని చూస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికార అహంకారాన్ని వీడి ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులకు రాజ్యాంగబద్ధంగా ఉన్న హక్కులను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల గొంతును నొక్కితే అది కేవలం బీఆర్ఎస్ గొంతు కాదు. రాష్ట్ర ప్రజల గొంతు. మహిళా ప్రజాప్ర



తినిధులను అవమానించడం అంటే రాష్ట్రంలోని మహిళలను అవమానించడమే. ప్రజల గొంతును అణచివేసే ఏ ప్రభుత్వాన్నైనా ప్రజలు ప్రశ్నిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం ఆగదు అని వొడితల సతీష్ కుమార్ స్పష్టం చేశారు.

# ప్రజల సౌకర్యార్థం వైకుంఠ రథం అందజేత

## రాష్ట్ర నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి

**వాస్తవం : మనోహరాబాద్**

ప్రజల అవసరాల కోసం వైకుంఠ రథాన్ని అందజేసిన రాష్ట్ర నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి.మనోహరాబాద్ మండల కేంద్రానికి చెందిన మహిపాల్ రెడ్డి తన తండ్రి చిట్కుల రాం రెడ్డి 5వ సంవత్సరికం పురస్కరించుకొని,తల్లిదండ్రుల జ్ఞాప కార్థంగా చిట్కుల లక్ష్మీరాంరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన మనోహరాబాద్‌లో ఈ కార్య క్రమం నిర్వహించారు.ప్రజల అవసరాల సమయంలో వైకుం ఠ రథం ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.ఈ సంద ర్భంగా వైకుంఠ రథాన్ని ఎంపీడీవో కృష్ణమూర్తికి అందజేసి, రథాన్ని ప్రజలకు సేవ చేసేందుకు ఉపయోగించాలని కోరా రు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కావేరి వెంకటరెడ్డి,చిట్కుల వెంకట్ రెడ్డి,




కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి,మండల మైనారిటీ అధ్యక్షులు,సొసైటీ డైరెక్టర్ జావిద్ పాషా, నాయ కులు మద్దూరి నాగరాజ్ గౌడ్,పంజాబీక్షపతి ముదిరాజ్, మన్నె ధర్మేందర్ ముదిరాజ్,రఘు,నితిన్ రెడ్డి,ఎంపీడీవో కృష్ణ మూర్తి,ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి,గ్రా మస్థులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు

**వాస్తవం : బెజ్జంకి**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ లు,420 హామీలను 100 రోజుల్లోనే పూర్తి చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని సోమవారం బెజ్జంకి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పాకాల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తి అయిన హామీలు ఇంకా అమలు కాలేదని, కాంగ్రెస్ వెయ్యి రోజుల విధ్వంసక పాలనపై ప్రజలు తిరుగుబాటు చేస్తున్నా రని ఆరోపించారు.మండలంలోని అసంపూర్తిగా ఉన్న అన్ని రోడ్లు పూర్తి చేయాలని,మహాలక్ష్మి, రైతు భరోసా, పింఛన్లు మహిళలకు నెలకు 2500 రూ., తులం బంగారం, ఉచిత స్కూటీలు,వృద్ధులు,దివ్యాంగులకు పెన్షన్ల పెంపు, విద్యారుల




పెండింగ్ ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, మాజీ ఎంపీటీసీ దుం బాల రాజా మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ దుమాల మహే ష్, సోషల్ మీడియా ఇంచార్జీ ఎలా శేఖర్ బాబు,పాక్స్ మాజీ వైస్ చైర్మన్ బండి రమేష్,వార్డు సభ్యులు తిప్పరపు మహేష్, కల్లూరి రమేష్,వంగల నరేష్,తాడిచెట్టు భూమయ్య, రామంచ పర్శరాములు,కల్లూరి అజయ్ యాదవ్,కనగండ్ల సతీష్,ఏసీక కిషన్, కనగండ్ల శంకర్,మాసం బాబు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో బీఆర్ఎస్ ధర్నా తీవ్ర ఉద్రిక్తత



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకు లు,కార్యకర్తలు భారీ ధర్నా చేపట్టడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితు లు నెలకొన్నాయి. అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి హరీష్ రావులను పోలీసులు అడ్డుకుని దాడి చేశారంటూ నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు, బీఆర్ ఎస్ కార్యకర్తల మధ్య తీవ్ర నెట్టివేత, తోపులాట చోటుచేసుకో వడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ధర్నాలో పాల్గొన్న పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఎల్లారె డ్డిపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్త లు ఒక్కసారిగా రోడ్డుపైకి చేరి ధర్నాకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అప్రజాస్వామికమని ఆరోపిస్తూ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల సమయం లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని నిలదీశారు. కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించా రు.ధర్నా అనంతరం బీఆర్ఎస్ శ్రేణులు ర్యాలీగా మండల అభివృద్ధి కార్యాలయం వైపు తరలివెళ్లి తమ వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు.ఈ క్రమంలో నిరసనకారులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించడంతో ఉద్రిక్తత మ రింత పెరిగింది. పరిస్థితి చేయి దాటుతుండటంతో కేడీసీసీ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, తిమ్మాపూర్ సర్పంచ్ అందె సు భాష్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.పోలీసు ల తీరుకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చే యడంతో ఎల్లారెడ్డిపేట ప్రాంతమంతా మారుమోగింది. నాయ కుల అరెస్టులతో మండల కేంద్రంలో పరిస్థితి కొంతసేపు ఉద్రిక్తంగా కొనసాగింది. ముందస్తు జాగ్రత్త చర్యగా పోలీసు లు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, తిమ్మాపూర్ సర్పంచ్ అందె సుభాష్, మాజీ జెడ్పీటీసీ చీటి లక్ష్మణరావు, ఎలుసాని మోహన్, మహిళా అధ్యక్షురాలు అప్సర ఉన్నిసా, ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నరసింహులు, గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఎడ్ల సందీప్, పిల్లి కిషన్, పందిర్ల పరుశురాములు, నమలకొండ శ్రీనివాస్, ఇల్లందుల శ్రీనివాస్ రెడ్డి, జబ్బర్, గుండాడి వెంకటరెడ్డి, దూస శ్రీనివాస్, హసన్ బాయ్, పద్మారెడ్డి, తడకల దేవరాజు, ప్రమోద్, అనిల్, లెగల సతీష్, మధు, జంగిడి సత్తయ్య, సన్నీ, బంటి, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

## కోడె మొక్కు చెల్లించుకున్న

## గంగారం తండా (సూరంపేట) సర్పంచ్ దంపతులు



**వాస్తవం : కోడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలోని పురాతన కట్ట శివాలయంలో సోమవారం గంగారం తండా గ్రామ సర్పంచ్ వినోద్ నాయక్ దంపతులు ప్రత్యేక పూజలు చేసి కోడె మొక్కు చెల్లించుకున్నారు. పురాతన శివాలయలో భక్తులు కోరిన కోరికలు నెరవేస్తాయని విశ్వాసంతో నమ్మకం తో చుట్టుపక్కల గ్రామాల ,దూర ప్రాంతాల నుండి వచ్చి భ క్తులు మొక్కులు చెల్లించుకుంటారని స్థానికులు తెలిపారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణపై

# చర్యలు తీసుకోవాలి



**వాస్తవం : మనోహరాబాద్**

ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కోరుతూ రంగాయిపల్లి గ్రామానికి చెందిన యువకులు అధికారులను ఆశ్రయించా రు.సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేసి,ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసు కెళ్లారు.మనోహరాబాద్ మండలంలోని రంగాయిపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 257లో 5.18 గుంటల ప్రభుత్వ భూమి ఉందని,ఆ భూమిని కబ్జా నుంచి కాపాడాలని వారు కోరారు.భూమి హద్దులను గుర్తించి,ప్రభుత్వ భూమిని రక్షిం చేందుకు తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ మేర కు అధికారులకు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమం లో కర్రె శేఖర్ ముదిరాజ్,వెంకటేష్,బాలరాజు,బాబు తదిత రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్

# నిధులు విడుదల చేయాలి




**వాస్తవం : తిరుమలగిరి**

తిరుమలగిరి మండల కేంద్రంలోని స్థానిక ఎంపీ డివో ఆఫీస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రగతి ఆర్ట్స్ ఆ సైన్స్ డిగ్రీ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థుల పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యాజమా న్యం మాట్లాడుతూ. రాష్ట్రప్రభుత్వం విద్యార్థుల ఫీజు రియంబ ర్స్మెంట్ నిధులు సకాలంలో చెల్లించక ఉద్యోగుల జీతాలు, కిరాయిలు ఇతర ఖర్చులతో ప్రయివేట్ కాలేజీలు మూతపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ రాకపోవడం తో చదువులు పూర్తి అయినంక కూడా ఫీజు కట్టలేక పేద విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకోవడానికి ఆలస్యం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు స్పందిం చి ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ నిధులు విడుదల చేయా లని కోరారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగ య్య, యాజమాన్యం నరోత్తమ్ రెడ్డి, సర్పయ్యలు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్**

**వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజల నుంచి వచ్చే అర్జీలను సత్వరమే పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీరాములుతో కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.కమాన్‌పూర్ మండలం నాగారం గ్రామానికి చెందిన జి. స్వప్న, గ్రామ శివారులో తమ ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటూ స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న జి. రమేష్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయంపై విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని కమాన్‌పూర్ తహసీల్దార్‌కు కలెక్టర్ సూచించారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన వడ్డేపల్లి చైతన్య, తాను అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బీకాం పూర్తి చేశానని, తనకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఉపాధి అధికారికి కలెక్టర్ సూచించారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన షాహిదా, తమకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని పీడీ హౌసింగ్ అధికారికి కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా, పెద్దపల్లి పట్టణానికి చెందిన దుగ్గంపూడి శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలు సర్వే నంబర్ 58లో గల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోందని, ఆ స్థలంలో అక్రమ నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. ఈ అంశంపై విచారణ జరిపి తగిన చర్యలు చేపట్టాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్‌కు కలెక్టర్ సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రోస్టర్ పాయింట్‌లో ఉచ్చు

**మాలలకు తీరని అన్యాయం నిరుద్యోగుల జీవితం ప్రశ్నార్థకరం**

**మాల సంఘాల డిమాండ్లు, ఉధృతం అవుతున్న ఉద్యమం**

**నిర్మల్ : వాస్తవం**



తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణలో భాగంగా తీసుకున్న నూతన రోస్టర్ పాయింట్ విధానం మాల సామాజిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతుంది అని నర్సాపూర్ మండల కేంద్రం లోనీ రైతు వేదిక ప్రజావాణిలో నర్సాపూర్ మండలం మాల సంఘం నాయకులు ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం జారీచేసిన జీవో 99 ప్రకారం ఎస్సి ఉప కులాల విభజన మాల ఇతర 26 ఉపకులాలను గ్రూప్ సి కిందికి చేర్చారు ఈ వర్గానికి ఐదు శాతం రిజర్వేషన్ కేటాయించినప్పటికీ 100 పాయింట్లు రోస్టర్ క్రమంలో తొలి పాయింట్లు 22 వద్ద నిర్దేశించారు ఈ కేటాయింపుల వల్ల మాలలకు తీవ్ర నష్టం జరుగుతున్నట్లు పేర్కొన్నారు ఏదైనా ప్రభుత్వ శాఖలో ఐదు శాతం 15 లోపు పోస్టులు మాత్రమే ఉంటే అక్కడ రోస్టర్ పాయింట్ 22 వరకు వెళ్లే అవకాశం ఉండదు ఫలితంగా ఆ నోటిఫికేషన్లలో మాల అభ్యర్థులకు ఒక్క పోస్టు కూడా దక్కకుండా తీవ్ర నష్టం జరుగుతుంది అని పేర్కొన్నారు మాలలకు న్యాయం జరగాలంటే 20 రోస్టర్ పాయింట్లు కనీసం రెండు పాయింట్లు కేటాయించాలి జీవో 99 ప్రభుత్వం వెంటనే సవరించాలి లేదా రద్దు చేయాలి. రోస్టర్ పాయింట్ లో "మాలాల నోళ్లను కొడుతుందని" ఇప్పుడు చదువుతున్న మాల నిరుద్యోగ యువతకు ఈ విధానం తీవ్ర శాపం గా మారుతుంది అని దీనికి 20 రోస్టర్ పాయింట్లు కేటాయించకపోతే ప్రజాప్రతినిధులను అ డ్డుకుంటాం అని ఈ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు నోరు విప్పాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాల్వరఘు కమలాకర్ భూమన్న శ్రీధర్ గజ్జన్న రాజేశ్వర్ రామ్ పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిల కోసం 'అసెంబ్లీ ముట్టడి'

**బీజేవైఎం నాయకులు ముందస్తు అరెస్టులు**

**వాస్తవం : కొడిమ్యాల**



తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ యువమోర్చా పిలుపునిచ్చిన "ఫీజు బకాయి బీజేపీ లడాయి" కార్యక్రమంలో భాగంగా సోమవారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ముట్టడిని చేయడానికి వెళ్తున్నారని కొడిమ్యాల మండల బీజేవైఎం నాయకులను, పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షులు గోనెపెల్లి ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల పక్షాన నిలబడి రాష్ట్రంలో సుమారు ?15,000 కోట్ల ఫీజు బకాయిలు పెండింగ్‌లో ఉండటం వల్ల లక్షలాది మంది నిరుపేద విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని, కాలేజీల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని మండిపడ్డారు,శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులను, కార్యకర్తలను అణచివేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో ముందస్తు అక్రమ అరెస్టులకు పాల్పడిందని. బీజేవైఎం మండల అధ్యక్షులు గోనెపెల్లి ప్రశాంత్ గౌడ్ మండిపడ్డారు బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి అనిల్ యాదవ్, అజయ్ గౌడ్ తదితరులు ఉన్నారు.


జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190




# ప్రజావాణికి విశేష స్పందన

**8 దరఖాస్తుల స్వీకరణ**

**ఎంపీడీవో కృష్ణమూర్తి**



**వాస్తవం : మనోహరాబాద్**

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని.సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 8 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీవో కృష్ణమూర్తి తెలిపారు.ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా,సంబంధిత దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ,వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు తెలిపారు.ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణమూర్తి,ఎంపీవో శ్రీనివాస్,ఆయా శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

**అనారోగ్యంతో మృతి చెందిన**

## మహేష్ కుటుంబానికి రూ.లక్ష సాయం

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి**



**వాస్తవం : మనోహరాబాద్**

అనారోగ్యంతో మృతి చెందిన మహేష్ కుటుంబానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిట్కుల మహిపాల్‌రెడ్డి సోమవారం ఆర్థిక సహాయం అందించారు.తూప్రాన్ పట్టణానికి చెందిన మహేష్ మృతితో కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడింది.ఈ నేపథ్యంలో కుటుంబానికి అండగా నిలిచేందుకు మహిపాల్ రెడ్డి రూ.లక్ష రూపాయల సాయం అందజేశారు.ఈ సందర్భంగా మహేష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,భవిష్యత్తులోనూ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి,నర్సింహారావు,వెంకటేశంగుప్త,ధర్మేందర్ ముదిరాజ్,నితిన్ రెడ్డి,ఉమర్,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఎల్లారెడ్డిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో**

## విద్యార్థులకు దుస్తుల పంపిణీ



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎనుగందుల నరసింహులు దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎనుగందుల నరసింహులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు గ్రామపంచాయతీ తరపున ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు.తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సమాచారం రైతులకు ముందస్తుగా ఇవ్వాలి

**సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్**

**వాస్తవం : బెజ్జంకి**



యూరియా సమాచారాన్ని రైతులకు ముందస్తుగా సంబంధిత వ్యవసాయ అధికారులు తెలియపరచాలని సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తిప్పారం శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎరువుల కోసం ప్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ అనే యాప్ తీసుకొచ్చిందని ఈ యాప్ వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. ఈ యాప్ లో పెద్ద ఎత్తున సాంకేతిక లోపాలు ఉండడంతో పలుమార్లు ఎర్రర్ వస్తుందని దీంతో రైతులకు యూరియా అందడం లేదని స్పష్టం చేశారు. అనేకమంది రైతులు స్మార్ట్ఫోన్ లేక ఇబ్బందులు పడుతున్నారని యాప్ అనేకమందికి వినియోగించడం రాక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే ఈ యాప్ను రద్దుచేసి రైతులకు అందుబాటులోకి ఎరువులు అందించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు., ఈ యాప్ లో ఫర్టిలైజర్ షాప్ యాజమాన్యం ఏ టైం కు ఆన్లైన్ లో పెడుతున్నారో తెలియక రైతులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని మండల వ్యవసాయ అధికారి ఆన్లైన్లో పెట్టే ముందు రోజే రైతులకు సమాచారం ఇవ్వాలని కోరారు. రైతులకు ఎరువులు అందించలేని చేతగాని ప్రభుత్వాలు రైతులను నిండా ముంచు తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బొమ్మిడి సాయికృష్ణ, సంఘ ఎల్లయ్య, బోనగిరి లింగం, ఎస్ ఎఫ్ ఐ నాయకులు బత్తుల అభి, చెప్యాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమిత భూములను స్వాధీనపరచుకొని బాధితులకు ఇవ్వాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్**

**వాస్తవం : బెజ్జంకి**



బెజ్జంకి మండలంలోని రేగులపల్లి గ్రామానికి చెందిన పేద రైతుల భూములను మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆక్రమించుకున్న భూములను రెవెన్యూ అధికారులు స్వాధీన పరుచుకొని బాధితులకు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ సోమవారం ప్రజా వానిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ రేగులపల్లిలో ప్రభుత్వ భూమి ఆక్రమణ చేసి అక్రమ-సూ/జ కోళ్ల పామ్ నిర్మించిన ఎరువుల బాలకిషన్ బిఆర్ఎస్ ప్రభుత్వ అధికార బలంతో భూమి ఆక్రమించారని, అట్టి భూమిని అధికారులు వెంటనే గుర్తించి అతని పై చర్య తీసుకోని ప్రజా ప్రయోజనాల అవసరాలకు ఉపయోగించాలని కోరారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడు ప్రజల సమస్యలు పరిష్కరించుటకు మండల స్థాయిలో ప్రజావాణి ఏర్పాటు చేస్తే దాన్ని రద్దు చేసి జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసి ప్రజలకు దూరం చేసి,ఆర్థిక భారం వేసిన నీచ చరిత్ర టిఆర్ఎస్ ప్రభుత్వానిదని మండిపడ్డారు. మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరవాత ప్రజల సమస్యలు వారికి అందుబాటులో ఉన్న మండల స్థాయిలో వేగ వంతంగా పరిష్కారం కావాలని గౌ"ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజావాణి ని మండల స్థాయిలో నిర్వహిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు మండల స్థాయిలో ఫిర్యాదు చేయడానికి అవకాశం కల్పించింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్,యూత్ మండల అధ్యక్షులు కర్రావుల సందీప్,బెజ్జంకి టౌన్ అధ్యక్షులు కత్తి రమేష్,రావుల నర్సయ్య,జెల్ల ప్రభాకర్,వార్డు సభ్యులు బోనగం రమేష్, పర్స సంతోష్,గాజ శ్రీనివాస్, డైరెక్టర్ లు పుల్ల పోచయ్య, మాశం శంకర్,ఆయిలేని మహేందర్ రెడ్డి,గుగ్గిళ్ళ గ్రామ శాఖ అధ్యక్షులు దుశెట్టి ప్రశాంత్,బోయిని ప్రశాంత్,సంగ రమేష్ పాల్గొన్నారు.

# ప్రజావాణికి 4 దరఖాస్తుల స్వీకరణ

**ఎంపీడీవో ఈ స్వరూప**




**వాస్తవం : కొడిమ్యాల**

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 4 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీవో స్వరూప తెలిపారు రెవెన్యూ శాఖ రెండు,మండల పంచాయతీ శాఖ ఒకటి,నీటి పారుదల శాఖ ఒకటి చొప్పున దరఖాస్తు దరఖాస్తులు వచ్చినవి..ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా,సంబంధిత దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ,వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు తెలిపారు.ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ,,ఆయా శాఖల అధికారులు,కార్యాలయ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు..

## ప్రజావాణిలో బి ఆర్ ఎస్ నాయకుల ఫిర్యాదు

**వాస్తవం : లక్షణ చందా**



లక్ష్మణ్ చందా మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన 420 హామీలు,13 డిక్లరేషన్లు,6 గ్యారం టీలు ఇప్పటివరకు అమలు కాలేదని నిరసిస్తూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు ఫిర్యాదు చేశారు.మహిళలకురూ.2500 ,తులం బంగారం,స్కూటీ,రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రూ. 4 వేల పింఛన్, రూ.12 వేల ఆటో కార్మికుల సాయం సహ అన్ని హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి మరియు కార్యకర్తలు పార్పల్లి మాజీ సర్పంచ్ రాజు, పీచరా మాజీ సర్పంచ్ భూమేష్ జహీర్, మహేష్, ఎర్రపోతన్న, పం దరి తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్లో పెట్టవద్దు

**దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్ : వాస్తవం**

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందే ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలు తదితర అంశాలకు సంబంధించి ప్రజల నుంచి దరఖాస్తులు అందాయి. ప్రతి అర్జీని పరిశీలించి, అర్హత, నిబంధనల మేరకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ అధికారుల ప్రధాన బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. వినాయక నవరాత్రులు: నిబంధనలు పక్కాగా పాటించాల్సిందే ఎస్పీ. జానకి షర్మిల హెచ్చరిక"రానున్న వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రానున్న వినాయక ఉత్సవాల నిర్వహణపై పీఎస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని మతాల పండుగలు సహోదర భావంతో, కలిసి మెలిసి జరుపుకోవాలన్నారు. వినాయక ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గణేష్ ఉత్సవాలు మొత్తం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా వైర్లను సరి చేస్తామని చెప్పారు. ఉత్సవ నిర్వాహకులు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తమ వంతుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపడతామన్నారు. అలాగే వినాయక నిమజ్జన కార్యక్రమానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని. పేర్కొన్నారు. వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా పూర్తయ్యేందుకు నిర్వాహకులు సహకరించాలని కోరారు. ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, జిల్లాలో గణేష్ ఉత్సవాలు మొత్తం ప్రశాంతంగా పూర్తయ్యేలా పోలీసు శాఖ తరుపున తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వేడుకలకు తగిన పోలీసు





బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సంబంధిత అధికార యంత్రాంగంతో పోలీసు శాఖ సమన్వయంతో పని చేసి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వినాయక ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించేలా చూస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిఎస్పీ శ్రీనివాస్, ఆర్డీఓ దేవీదాస్, శాంతి కమిటీ సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్‌లో ఫీజు రియంబర్స్మెంట్ కోసం ధర్నా

వాస్తవం : లక్ష్మణ చందా



తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు బీసీ ఎస్సీ ఎస్టీలు కావడం వల్లనే ఫీజు రియంబర్స్మెంట్ చేయడంలో పెండింగ్‌లో ఉంచారని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షులు యాటకారి సాయన్న అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలంటే తప్పనిసరిగా ఫీజు రియంబర్స్మెంట్ ను చెల్లించాలని లేదంటే తెలంగాణ ప్రభుత్వం ఈ వర్గాలపై చేస్తున్న వివక్షను మండల గ్రామస్థాయి వరకు తీసుకువెళ్లి తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. డాక్టర్ విశారదన్ మహారాజ్ నాయకత్వంలో తెలంగాణలో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు కూడా నాయకత్వం వహించడానికి సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలో బీసీ ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్ లు లేక స్థానికులు ఉద్యోగాలకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అణగారిన వర్గాల శాసనసభ్యులు లేకనే బీసీ ఎస్సీ ఎస్టీల పట్ల నిర్లక్ష్యం జరుగుతుందనితెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రామగిరి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ గంగాధర్ యాదవ్, ఉపాధ్యక్షులు అడ్వకేట్ గొడుగు గంగాధర్, లీగల్సెల్ అడ్వైజర్ అడ్వకేట్ రాజు చారి, జిల్లా కార్యదర్శి కల్లూరు సుధాకర్ జిల్లా అధికార ప్రతినిధి వినేష్ సోషల్ మీడియా ఇన్చార్జి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం కాలుష్యాన్ని నివారిద్దాం

## కలెక్టర్ రాహుల్ శర్మ

వాస్తవం : భూపాలపల్లి



వినాయక చవితి పండుగను పర్యావరణహితంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 'మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రూపొందించిన వాల్ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించి, మట్టి గణపతుల ఉచిత పంపిణీని ప్రారంభించారు. జిల్లావ్యాప్తంగా రెండు వేల మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు, రసాయనిక రంగుల వినియోగం వల్ల నిమజ్జనం సమయంలో నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. రసాయనాలు, రంగులు నీటిలో కలవడం వల్ల జలచరాలు మృతి చెందడంతో పాటు నీటి నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. ప్రకృతి సిద్ధమైన మట్టితో తయారు చేసిన విగ్రహాలు పర్యావరణానికి అనుకూలంగా ఉంటాయని, వాటిని వినియోగించడం ద్వారా చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులను కాలుష్యం నుంచి కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. పండుగలు మన సంప్రదాయాలు, సంస్కృతికి ప్రతీకలని, అదే సమయంలో ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా ప్రతి ఒక్కరిపై ఉందని రాహుల్ శర్మ అన్నారు. ప్రతి కుటుంబం మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణహిత వినాయక చవితి నిర్వహణకు సహకరించాలని కోరారు. మట్టి గణపతుల వినియోగంపై విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీఆర్వో వసంత కుమారి, ఆర్డీఓ హరికృష్ణ, కాలుష్య నియంత్రణ మండలి ఏఈఎస్ శ్రీకాంత్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## 190 దరఖాస్తులు స్వీకరణ

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.అధికారులు ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కాగా ఐడీఓసీలో ప్రజావాణికి మొత్తం 190 దరఖాస్తులు వచ్చాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 6 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 4 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి ఎంపీడీఓలు నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.జిల్లాలోని బోయినపల్లి ఎంపీడీఓ కార్యాలయానికి 24, చందుర్తి మండలం 2, ఇల్లంతకుంట మండలం 9, గంభీరావుపేట మండలం 8, కోనరావుపేట మండలం 5, ముస్తాబాద్ 12, తంగళ్లపల్లి మండలం 32, వీర్నపల్లి మండలం 9, వేములవాడ అర్బన్ మండలం 2, వేములవాడ రూరల్ మండలం 11, ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ కార్యాలయానికి 12 చొప్పున వచ్చాయని,రుద్రంగిలో దరఖాస్తులు రాలేదని ప్రకటించారు.ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంతోపాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాలు, అన్ని ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అన్ని చోట్ల అప్లికేషన్ లు ఆన్ లైన్ చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, పాల్గొన్నారు.

# దేవాలయ భూములను కాపాడండి



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట కేంద్రంలో పురాతన కేశపల్ల హనుమాన్లగుడి దేవాలయ భూమి ధూప దీప నైవేద్య కొరకు పూజారులకు ఇచ్చిన వ్యవసాయ భూమి అమ్ముటకు సిద్ధంగా ఉన్నట్లు రైతులకు తెలియగానే అట్టి భూమి దేవస్థానానికి ఉండాలని భూమి అమ్మకాలు నిలిపివేయాలని వెంటనే దేవాదాయ భూములు ఎల్లారెడ్డిపేటలో వివిధ దేవాదాయాల భూములు ఇప్పటికే కొన్ని విక్రయించారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు దేవాలయ భూములు అమ్మకాలకు ప్లాట్లుగా మార్చి కొన్ని వ్యవసాయ భూములు అమ్ముటకు బేరాలు నడుస్తున్నాయని తెలియడంతో సోమవారం రోజున ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు వెంటనే ఎమ్మార్వో ఎంపీడీవో సంబంధించిన భూములను సర్వే చేయించాలని బోర్డులు పాతి ప్రభుత్వ భూమిగా గుర్తించాలని రైతులు కోరుకుంటున్నారు ఫిర్యాదులో ఎల్లారెడ్డిపేట గ్రామ సర్పంచ్ ఎలగందుల నరసింహులు సహకార బ్యాంక్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి డైరెక్టర్ నరసింహారెడ్డి అల్లం నారాయణ సల్వాల శ్రీనివాస్ తదితరులు ఎంపీడీవో సత్యయ్యకు దరఖాస్తు ఇచ్చినారు వెంటనే నిలుపుదల చేయాలని ఎల్లారెడ్డిపేట గ్రామ ప్రజలు రైతులు భక్తులు చర్య తీసుకోవాలని కోరారు.

# బోరంపేటలో కారులో వ్యక్తి మృతి

వాస్తవం ఆర్ సీ : కుత్బుల్లాపూర్



సెప్టెంబర్ 07 ఉదయం సుమారు 7:00 గంటల సమయం లో,దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోరంపేటలో రుద్ర కన్స్ట్రక్షన్ సమీపంలోని ఓపెన్ ఏరియాలో కారు మంటల్లో కాలిపోతున్న ఘటన కాలంకలం రేపింది. సమాచారం అం దుకున్న వెంటనే దుండిగల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సంఘ టనా స్థలానికి చేరుకుని పరిశీలించగా, ఒక కారు మంటల్లో పూర్తిగా దగ్ధమవుతూ ఉండగా, అందులో ఒక వ్యక్తి మృతదేహం లభించింది.మృతుడిని కార్తీక్, తండ్రి పేరు రాధాకృష్ణ, వయస్సు 40 సంవత్సరాలు, బోరంపేటలోని ప్రణీత్ ప్రణవ్ విడోస్ నివాసిగా గుర్తించారు. మృతుడు లాండ్రీ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు ప్రాథమికంగా తెలిసింది.ప్రాథమిక విచారణలో మృతుడికి కొంతకాలంగా కుటుంబపరమైన, ఆరోగ్యపరమైన మరియు ఆర్థిక సమస్యలు ఉన్నట్లు, అలాగే అతని భార్య గత రెండున్నర సంవత్సరాలుగా అతనికి దూరంగా ఉంటున్నట్లు సమాచారం లభించింది.అయితే మృతికి గల ఖచ్చితమైన కారణాలను నిర్ధారించేందుకు పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు

# విద్యార్థుల ఫీజు బకాయిలపై బీజేపీ పోరుబాట

## నాయకుల అరెస్ట్

వాస్తవం : మనోహరాబాద్




విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ చేపట్టిన "ఫీజుల బకాయి--బీజేపీ లడాయి"కార్యక్రమంలో భాగంగా సోమవారం ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన దీక్షకు వెళ్తున్న బీజేపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు.బీజేపీ మనోహరాబాద్ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,బీజేవైఎం నాయకులు కొల్పూరి నరేష్ గౌడ్,రితేష్ ముదిరాజ్,రచ్చ శ్రీకాంత్‌లను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని బీజేపీ నాయకులు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం 15 వేల కోట్ల ఫీజు బకాయిలను చెల్లించకుండా 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్లక్ష్యం చేస్తోందని వెంకటేష్ గౌడ్ ఆరోపించారు.విద్యార్థుల సమస్యలపై శాంతియుతంగా పోరాడుతున్న నాయకులను అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికితనానికి నిదర్శనమని విమర్శించారు